# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

సోమవారం 26 మే 2025


## మంత్రి సుభాష్ కు ఘన స్వాగతం



మదనపల్లి మే 25 ప్రభాతవార్త

రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కు మదనపల్లి లో ఘనస్వాగతం లభించింది. ఆదివారం మంత్రి బెంగళూరు నుంచి కడప వెళ్తుండగా మార్గమధ్యంలోని మదనపల్లిలో తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చిన్నబాబు స్వగ్రహానికి మంత్రి విచ్చేశారు .అల్పాహార విందుకు విచ్చేసిన కార్మిక శాఖ మంత్రివర్యులు వాసంశెట్టి సుభాష్ కు గుండ్లపల్లి యోగేశ్వర్ బాబు (పెదబాబు), పార్లమెంట్ జనరల్ సెక్రటరీ దొరస్వామి నాయుడు, అసెంబ్లీ తెలుగు యువత అధ్యక్షులు అరుణ్ నాదెండ్ల, నాగరాజు,టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రికి చిన్న బాబు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం జరిగింది.

## మహానాడు ఏర్పాటు పనులపై మంత్రులు, ఎమ్మెల్యేలు సమీక్ష సమావేశం



కమలాపురం మే 25 ప్రభాతవార్త

టీడీపీ ప్రతిష్ఠాత్మక వేడుక మహానాడు కోసం సర్వం సిద్ధమైంది. పనులు తుదిదశకు చేరుకున్నాయి. కమలాపురం నియోజకవర్గం లోని చింతకొమ్మదిన్నె మండలం అవుట్ రింగ్ రోడ్డు పబ్బాపురం పొలంలో నిర్వహిస్తున్న మహానాడు సభలు ఏర్పాట్ల పనులపై మంత్రులు అచ్చెన్నాయుడు, నిమ్మల రామానాయుడు సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణచైతన్యరెడ్డి పాల్గొని సభ ఏర్పాట్ల ప్రతి ఒక్క పనితీరు మంత్రులకు వివరించారు. సభకు రవాణ సదుపాయంతో పాటు ఇతర వసతుల కల్పనకు తీసుకోవాల్సిన చర్యలపై మంత్రులు నాయకులతో చర్చించారు. సభకు తరలివచ్చే పార్టీ ప్రతినిధులకు, నాయకులకు, కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అవాంఛనీయ ఘటనలు ఉత్పన్నం కాకుండా తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షలో పలువురు తెలుగుదేశం పార్టీ ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించండి

### మున్సిపాలిటీ, కార్పొరేషన్, టౌన్ ప్లానింగ్ అధికారులతో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ సమీక్ష సమావేశం

కపప, మే 25: ప్రభాతవార్త

మున్సిపాలిటీల పరిధిలో పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ మున్సిపాలిటీ అధికారులను ఆదేశించారు. ఆదివారం స్థానిక కలెక్టరేట్‌లోని వీసీ హాల్లో ఇంటి పన్నులు,పన్నుల డిమాండ్,అసెస్మెంట్, టౌన్ ప్లానింగ్ తదితర అంశాలపై రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ ఉమ్మడి జిల్లా మున్సిపల్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జేసీ అదితి సింగ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ మాట్లాడుతూ నగరపాలక సంస్థ,మున్సిపాలిటీల పరిధిలోని అన్ని విభాగాలు సమన్వయంతో పన్నుల వసూళ్ల కోసం చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. ప్రధానంగా ఆస్తి పన్ను వసూళ్లకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ఇందుకోసం ప్రత్యేక ప్రణాళికతో క్షేత్రస్థాయికి వెళ్లాలన్నారు. ప్రతి వార్డుకు సంబంధించి క్లస్టర్ స్థాయిలో పన్నుల జాబితాను, దీర్ఘకాలిక బకాయిల జాబితాను సిద్ధం చేసి, ప్రతిరోజూ డోర్ టు డోర్ వెళ్లాలన్నారు.వార్డు అడ్మిన్ కార్యదర్శులను సమన్వయం చేసుకొని పన్నులు వసూళ్ళు వేగవంతం చేయాలన్నారు. పన్నుల వసూళ్లపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అలాగే వాటర్ టాక్స్, అడ్వర్టైజ్మెంట్, ట్రేడ్ లైసెన్స్, షాప్ రెంట్లు, బిల్డింగ్ ఛార్జీల వసూళ్ల పైన సంబంధిత అధికారులు దృష్టి సారించాలన్నారు. ఇంకా అసెస్మెంట్ కానీ ఇళ్లను త్వరగా పూర్తి చేయాలన్నారు.రాష్ట్ర నిధులపై ఆధారపడకుండా మున్సిపాలిటీ ల పన్నులను ప్రజలను ఇబ్బందులకు గురి చేయకుండా వసూలు చేయాలన్నారు. ప్రజలకు కనీస మౌలిక వసతులు కల్పించాలంటే పన్నులు వసూళ్లపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.రాష్ట్ర ఆదాయం పెరగాలంటే టౌన్ ప్లానింగ్, రియల్ ఎస్టేట్ అభివృధి చెందాలన్నారు. బయటి అధికారులతో బద్వేల్, కమలాపురం అండర్ అసెస్మెంట్ లపై సర్వే చేయించాలని అధికారులను ఆదేశించారు.రాష్ట్రంలో ప్రధానంగా సాలిడ్ వేస్ట్, డ్రింకింగ్ వాటర్, డ్రైన్లు, రోడ్లు, పార్కులు స్మశానవాటికలు కమ్యూనిటీ హాల్లను ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.2014 19 లో భారతదేశంలో మొట్ట మొదటిసారి టౌన్ ప్లానింగ్ లో ఆన్లైన్ విధానాన్ని అమలు చేశామన్నారు. వాటిని మరింత అభివృద్ధి చేసి మరో రెండు నెలల్లో ఆన్లైన్ విధానాన్ని తిరిగి అమలు చేస్తామన్నారు. అలాగే టౌన్ ప్లానింగ్ లో నియమ నిబంధనలను సడలించామన్నారు. అమరావతి నుంచి అధికారులను కూడా కడపకు నాలుగు రోజులు విజిట్ చేసి మున్సిపాలిటీ కార్పొరేషన్ లో సమస్యల ను పరిష్కరించే దిశగా ఆదేశాలు జారీ చేశామన్నారు. మున్సిపాలిటీ, కార్పొరేషన్ లోని షార్ట్ ఫాల్స్ సమస్యలపై చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. షార్ట్ ఫాల్స్ సమస్యలు పరిష్కారం అయితే రాష్ట్ర ప్రభుత్వానికి పన్నుల రూపంలో ఆదాయం వస్తుందన్నారు. కడప నగరంలో 387 షార్ట్ ఫాల్స్ సమస్యలపై టౌన్ ప్లానింగ్ అధికారులు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.గత ప్రభుత్వం 85 లక్షల టన్నుల చెత్తను వదిలేసి వెళ్లిందని సంవత్సరం లోపల తొలగించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. వాటికి త్వరలో టెండర్లు పిలిచి స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛభారత్ లో భాగంగా పనులను వేగవంతం చేస్తామన్నారు. రాష్ట్రంలోని 123 మున్సిపాలిటీలో మాస్టర్ ప్లానింగ్ అంశాలలో అవకతవకలు జరిగాయని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి వాటిని పరిష్కరిస్తామన్నారు. రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. రాబోవు కాలంలో వేస్ట్ ఎనర్జీ ప్లాంట్లను ఏర్పాటు చేసి డంపింగ్ యార్డు లేకుండా చేస్తామన్నారు. కడపలో కూడా వేస్ట్ ఎనర్జీ ప్లాంట్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అలాగే సీవరేజ్ ప్లాంట్లను ఏర్పాటు చేసి వేస్ట్ లిక్విడ్ వాటర్ ను క్లీన్ చేసి నదిలోకి వదులుతామని తెలిపారు. గత ప్రభుత్వం స్వీపింగ్ మిషన్లను మూలన పడేసిందని రాబోవు రెండు సంవత్సరాలలో స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా రూ 125 కోట్లతో నూతన స్లీపింగ్ మిషన్లను అందుబాటులోకి తీసుకొని వస్తామన్నారు. డిట్కో ఇళ్లను హై క్వాలిటీ తో నిర్మిస్తే గత ప్రభుత్వం వాటిని విస్మరించిందని తిరిగి వాటిని పూర్తి చేస్తామని తెలిపారు. పంచాయతీ మున్సిపాలిటీలలో సిఎంఎఫ్ఎస్‌లోని 3 వేల కోట్లను గత ప్రభుత్వం దారి మళ్ళించిందని తిరిగి సిఎఫ్ఎంఎస్‌లో గ్రీన్ ఛానల్ అమలు చేసి మున్సిపాలిటీలను పంచాయతీలను అభివృద్ధి చేస్తామన్నారు. గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసిందని వాటన్నిటిని గాడిన పెడుతున్నామని తెలిపారు.ముందుగా మున్సిపాలిటీల ఆస్తి పన్నుల వసూళ్లు,జనాభా వివరాలు, ముసిపాలిటీ పన్నుల డిమాండ్ లు, మున్సిపాలిటీల వారిగా ఇప్పటివరకు పన్నులు ఎంత వసూలు చేసారు, ఇల్ల అసెస్మెంట్ వంటి అంశాలపై అధికారులతో చర్చించారు. ఈ సమావేశంలో పబ్లిక్ అండ్ హెల్త్ సూపరిండెంట్ రామ్మోహన్ రెడ్డి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ రీజినల్ డైరెక్టర్ విశ్వనాథ్, టౌన్ ప్లానింగ్ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ సంజీవ్ కుమార్,కడప మున్సిపల్ కమిషనర్ మనోజ్ కుమార్ రెడ్డి,కడప మున్సిపల్ కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ రాకేష్ చంద్ర, మున్సిపల్ కమిషనర్స్, టౌన్ ప్లానింగ్ అధికారులు,ఇతర అధికారులు హాజరయ్యారు.



## నలుగురు గంజాయి వ్యక్తులు అరెస్ట్

మదనపల్లి క్రైమ్, మే 25 ప్రభాతవార్త.

నలుగురు గంజాయి వ్యక్తం అరెస్టు చేసి రిమాండ్ తరలించినట్లు బార్డర్ మొబైల్ పెట్రోలింగ్ పార్టీ (బిఎంపిపి ) సీఐ సత్య శ్రీనివాస్ తెలిపారు. సీఐ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణం శివారు లోని నక్కలదిన్నె, పొన్నేటి పాలెం మార్గంలో మహమ్మద్ భాష (22), సయ్యద్ సద్దాం (35), దినకర్(21), సాయి ప్రసాద్(25)లు డ్రై గంజాయి విక్రయిస్తున్నట్లు గుర్తించామన్నారు. దీంతో బార్డర్ మొబైల్ పెట్రోలింగ్ పార్టీ, రాయచోటి ఈ ఎస్ టిఎఫ్ సంయుక్తంగా దాడులు చేసి నలుగురిని అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. వీరి వద్ద నుంచి 2.100 కిలోల గంజాయి, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నాను సీఐ తెలిపారు. అనంతరం నిందితులని మదనపల్లి ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించగా, ఎక్సైజ్ పోలీసులు వారిని డిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో మరో ముద్దాయి మోసెస్ పరారీలో ఉన్నట్లు సిఐ తెలిపారు.



### సి.ఎం పర్యటన నేపథ్యంలో

## పక్క బందోబస్తు ఏర్పాట్లు

### జిల్లా ఎస్.పి శ్రీ ఇ.జి అశోక్ కుమార్

కడప మే 25(ప్రభాతవార్త బ్యూరో):

ఈ నెల 27, 28, 29 తేదీలలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి పర్యటన నేపథ్యంలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సమర్ధవంతంగా బందోబస్తు విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్ ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తో పాటు పలువురు వి.ఐ.పి లు, మంత్రులు మహానాడులో పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలో బందోబస్తు విధుల్లో పాల్గొనే పోలీసు అధికారులు, సిబ్బందికి జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్ ఐ.పి.ఎస్, అన్నమయ్య జిల్లా ఎస్.పి వి.విద్యాసాగర్ నాయుడు ఐ.పి.ఎస్, సి.ఐ.డి ఎస్.పి శ్రీధర్ ఐ.పి.ఎస్, నార్కోటిక్స్ ఎస్.పి నగేష్ ఐ.పి.ఎస్‌తో కలిసి ఆదివారం మధ్యాహ్నం సి.కె దిన్నె పరిధిలోని మహానాడు వేదిక, జయరాజ్ గార్డెన్స్ హాలు, మాధవి కన్వెన్షన్ హాల్ లో ప్రత్యేక సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి, ఇతర వి.ఐ.పి లు విచ్చేసింది మొదలు తిరిగి వెళ్లేంత వరకు చేపట్టాల్సిన బందోబస్తును సెక్టార్ల వారీగా విభజించారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా రూపొందించిన బందోబస్తు ప్రణాళికను వివరిస్తూ సెక్టార్ల వారీగా విధులు నిర్వర్తించే పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. పెద్ద ఎత్తున ప్రజలు రానున్న నేపథ్యంలో ట్రాఫిక్ పరంగా ఎటువంటి అవాంతరాలు లేకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై, పార్కింగ్ ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. పోలీసులు, స్పెషల్ పార్టీ పోలీసు బృందాలు, పోలీసు జాగిలాలు, బాంబ్ స్క్వాడ్ బృందాలతో అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. రూట్ బందోబస్తు, ట్రాఫిక్ డైవర్షన్, క్లియరెన్స్, తదితర సెక్టార్ల అధికారులకు ఏమి చేయాలో, ఏమి చేయకూడదో జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్ ఐ.పి.ఎస్ వివరించారు. సమావేశంలో జిల్లాలోని, ఇతర జిల్లాల నుండి బందోబస్తు విధుల నిమిత్తం వచ్చిన డి.ఎస్పీలు, సి.ఐలు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మహానాడు కోసం సీమ ప్రజల ఎదురు చూపులు

### తెలుగుదేశం హయాంలోనే రాయలసీమలో సాగు నీటి ప్రాజెక్టులు... అన్నమయ్య ప్రాజెక్టు నిర్మించే బాధ్యత ప్రభుత్వానిదే

### వైసీపీ ఇసుక దాహంతోనే ప్రాజెక్టు కొట్టుకుపోయింది... రాజంపేటలో నాయకత్వ సమస్య లేదు



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి నిమ్మల రామానాయుడు



అసెంబ్లీ ఇంచార్జ్ జగన్‌రాజును సన్మానిస్తున్న మంత్రి నిమ్మల



రాజంపేట అర్బన్, మే 25, ప్రభాతవార్త:

రాయలసీమ ప్రజలు కడపలో జరిగే మహానాడు కోసం ఎదురుచూస్తున్నారని, ఇది తెలుగుదేశం పార్టీ పట్ల సీమ ప్రజలకు ఉన్న ప్రేమానురాగాలే అని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. తెలుగుదేశం హయాంలోనే రాయలసీమలో సాగు నీటి ప్రాజెక్టులు ప్రాణం పోసుకున్నాయి అని అందుకే సీమ ప్రజలు తెలుగుదేశం పార్టీని మరిచిపోరని పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఏబీ చంద్రారెడ్డి కళ్యాణ మండపంలో రాజంపేట అసెంబ్లీ ఇంచార్జ్ జగన్‌మోహన్ రాజు అధ్యక్షతన జరిగిన నియోజికవర్గ స్థాయి సమావేశంలో జనసమీకరణ పై మంత్రి సమీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాయలసీమ రైతాంగానికి జీవనాడిగా తెలుగుగంగా ప్రాజెక్టును రూపొందించారన్నారు. అలాగే చంద్రబాబు కూడ గాలేరు నగరి, హంద్రినీవా, సుజల స్రవంతి, కేసీ కెనాల్, హెచ్ఎల్‌సీ ప్రాజెక్టులను తెలుగుదేశం పార్టీనే అభివృద్ధి చేసి సాగు నీటిని అందించిందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో హంద్రినీవాకు ఏకంగా 3240కోట్లు బడ్జెట్‌లో కేటాయించిన ఘనత కూటమి ప్రభుత్వందే అన్నారు. అయితే రాయలసీమ బిడ్డగా పదే పదే చెప్పుకునే జగన్‌మోహన్ రెడ్డి సీమకు తీరని ద్రోహం చేశారని మండిపడ్డారు. అయిదేళ్ల హయాంలో రాయలసీమలో ఏ ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందించారని ప్రశ్నించారు. రాజంపేటలో అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోవడానికి ప్రధాన కారణం వైసీసీ ఇసుక దాహమే అన్నారు. చెయ్యేరు నదిలో ఇసుక తరలించేందుకు భారీ యంత్రాలు, వాహణాలు వందలాదిగా ఉండటం వల్లే అన్నమయ్య ప్రాజెక్టు గేట్లు ఎత్తకుండా అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చి ప్రాజెక్టు కొట్టుకుపోయేలా చేశారన్నారు. పింఛా డ్యామ్ తెగిపోయి పెద్ద ఎత్తున వరద నీరు వస్తుందని గేట్లు ఎత్తి వేయాలని అక్కడి అధికారులు అన్నమయ్య ప్రాజెక్టు అధికారులకు సూచించినా వెంటనే గేట్లు ఎత్తకపోవడం వల్లే వరద ముంచెత్తి ప్రాజెక్టు కొట్టుకుపోయిందన్నారు. 41మంది జలసమాధికి వైసీపీనే కారణం అన్నారు. 41మంది మరణించిన కనీసం ప్యాలెస్‌ను వీడి ముఖ్యమంత్రిగా జగన్ మృతుల కుటుంబాలను పరామర్శించిన పాపాన పోలేదన్నారు. రాజంపేటలో జగన్ మోహన్ రాజు ఆధ్వర్యంలో మహానాడుకు పెద్ద ఎత్తున జనసమీకరణకు ఏర్పాట్లు చేస్తున్నారని అభినందించారు. రాజంపేటలో నాయకత్వ సమస్య లేదని రాజు బాగా పనిచేస్తున్నాడని అభినందించారు. ఇదే విశయాన్ని అధినేత దృష్టికి తీసుకవెళ్తామన్నారు. జగన్‌మోహన్ రాజు మాట్లాడుతూ రాజంపేట నియోజికవర్గం నుంచి 1000వాహణాల్లో జనాన్ని తరలిస్తున్నామన్నారు. జన సమీకరణలో రాజంపేట సత్తా చాటుదాం అన్నారు. ప్రతి గ్రామం నుంచి మహానాడుకు ప్రజలు వచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. గ్రామ స్థాయి నుంచి బూత్ కమిటీ నుంచి మండల స్థాయి వరకు సమన్వయంతో జన సమీకరణ చేస్తున్నామని వివరించారు. మజీ మంత్రి, చిలుకలూరి పేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ రాజంపేట తెలుగుదేశం పార్టీకి కంచుకోట అని మరోసారి పార్టీ జెండా ఇక్కడ ఎగిరేలా చూడాలన్నారు. కార్యకర్తలు పెద్దఎత్తున తరలి వచ్చి మహానాడును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అంతకు ముందు మొదటి సారి రాజంపేటకు వచ్చిన మంత్రి నిమ్మల రామానాయుడును నియోజికవర్గ ఇంచార్జ్ జగన్‌మోహన్ రాజు దుశ్శాలువతో ఘణంగా సన్మానించారు. మంత్రి కూడ జగన్‌రాజును అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో తానా మాజీ అధ్యక్షుడు వేమన సతీష్, నియోజికవర్గ పరిశీలకుడు బి.దుర్గా ప్రసాద్, పార్టీ గ్రామీణ అధ్యక్షుడు గన్నె సుబ్బనర్సయ్య నాయుడు, టెక్స్‌మో మల్లికార్జున నాయుడు, వివిధ మండలాల నుంచి వచ్చిన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వర్షాలతో వేరు శనగ రైతుల ఇక్కట్లు

దువ్వూరు, మే 25, ప్రభాతవార్త:

మండల పరిధిలో గత వారం రోజులుగా ప్రతి రోజు ఒక మోస్తారుగా వర్షాలు పడుతున్నందున వేరుశనగ రైతులు ఆందోళణ చెందుతున్నారు. ఫిబ్రవరి నెల చివరిలో సాగు చేసిన వేరు శనగ పంట ప్రస్తుతం దిగుబడులు వస్తున్నాయి. పొలం నుండి పంటను తీసేందుకు రైతులు పనులు ప్రారంభించారు. అయితే గత వారం రోజులుగా వర్షాలు పడుతున్నందున వేరు శనగ రైతులకు ఇక్కట్లు తప్పడం లేదు. పంటను తీసిన తర్వాత కాయలను వేరు చేసేందుకు యంత్రాలను వాడుతున్నారు. ఆ యంత్రాలు వర్షం పడటంతో పొలాల్లోకి వెళ్లలేక పోతున్నాయి. అలాగే ఎక్కువగా మట్టి వాతం కూడ వస్తుంది. అనంతరం వేరు శనగ కట్టె కూడ పశుగ్రాసానికి పనికి రాకుండా పోతుంది. మండలంలో సుమారు 4వేల ఎకరాల్లో వేరు శనగ పంటను సాగు చేశారు. వాయుగుండం ప్రభావంతో కురుస్తున్న వర్షాలు రైతులను ఇబ్బంది పెడుతున్నాయని చెప్పవచ్చు. గతంలో ఎప్పుడు కూడ వేసవి కాలంలో 1, 2 రోజులు వర్షాలు పడే విధంగా ఉండేవి.

# కడప గడప పసుపు మయం... మహానాడుతో కడప కళకళ

### నేడు సీఎం, మంత్రి లోకేష్ కడపకు రాక ...ట్రయిల్ రన్ నిర్వహించిన ఎస్పీ అశోక్‌కుమార్

కడప, మే 25, ప్రబావార్త బ్యూరో:

మహానాడుతో కడప గడప పసుపు మయం అయింది. కడప మొత్తం పసుపు జెండాలతో ఆవిష్కృతం అయింది. ఏ రహదారి చూసిన పసుపు పచ్చని తోరణాలు, నేతల హోర్డింగులతో పసుపు పండగలా మారింది. ఒక వైపు ప్రధాన రహదారులతో పాటు కడప-చిత్తూరు జాతీయ రహదారి, ఎయిర్‌పోర్ట్ నుంచి కడపలోని స్టేట్ గెస్ట్ హౌస్ వరకు వివిధ కూడళ్లు పసుపుమయం అయ్యాయి. మంత్రులు అంతా కడపలోనే మకాం వేసి మహానాడు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోమవారం సాయంత్రం 6:30కళ్ల కడపకు చేరుకోనున్నారు. అలాగే ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ కూడ మధ్యాహ్నం 2గంటలకళ్లా కడపకు చేరుకుంటారు. తండ్రి తనయుడు ఇద్దరు బెంగుళూరు నుంచి విమానంలో కడపకు వస్తున్నారు. సీఎం పర్యటణ నేపథ్యంలో జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ బందోబస్తును ఏర్పాటుచేశారు. మరో వైపు సీఎం కాన్వాయ్ వెళ్లే రహదారిపై పోలీసులు ట్రయిల్ రన్ నిర్వహించారు. ఒక వైపు కడప ఎస్పీ అశోక్‌కుమార్, మరోవైపు అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడులు మహానాడు ఏర్పాట్లకు పోలీస్ బందోబస్తును ఏర్పాటుచేస్తున్నారు.




మహానాడుకు స్వాగత తోరణాలు



మహానాడు ప్రాంగణంలో



వాలంటీర్లను అభినందిస్తున్న మంత్రి సవిత, ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్





# మహానాడు కార్యక్రమంపై చర్చించిన మంత్రి





బద్వేలు, మే 25 (ప్రభాతవార్త):

కడప గడపలో మొదటిసారిగా తెలుగుతమ్ముళ్లతో నిర్వహిస్తున్న పండగలాంటి మహానాడును విజయవంతం చేయాలని నాయకులు, కార్యకర్తలను ఎన్నారై సాధికార సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆహ్వానించారు. ఆదివారం స్థానిక టీడీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, టీడీపీ నియోజకవర్గ సమన్వయకర్త రితేష్ రెడ్డి సమ క్షంలో 7 మండలాల నాయకులు, కార్యకర్తలతో మంత్రి సమావేశం అయ్యారు. అనంతరం విలేకర్లతో మాట్లాడతూ కడపలో మొదటిసారిగా మహానాడు ఏర్పాట్లు జరుగుతున్నాయని, ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలన్నారు. తెలుగు తమ్ముళ్లకు ఇదొక పెద్ద పండుగ అని రాయలసీమ అభివృద్ధి వేదిక మహనాడులో చర్చించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు. కూటమి నాయకులు మహనాడు పై సమీక్షిస్తున్నారని, రాబోయే రోజులలో రాష్ట్రఅన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే కాకుండా రాయలసీమ అభివృద్ధిపై దృష్టిపెట్టేలా మహానాడు సాగుతుందన్నారు. ఈ ప్రాంతం లోని కొన్ని సమస్యలను నాయకులు, కార్యకర్తలు వివరించారని, వాటినన్నంటిని మహానాడు వేడుకలో కూటమి పెద్దలకు వివ రించి అభివృద్ధి దృష్టిపెడతామన్నారు. ఈ ప్రాంతం రైతాంగంపై ఆధారపడిన విషయం తెలిసిందేనని ఇందుకు అవసరమైన వనరులపై కృషిచేస్తామని పేర్కొన్నారు అనేక అంశాలను మహానాడు వేదికగా నాయకులకు, కార్యకర్తలకు వివరించడం జరుగుతు ందని ఇలాంటి పండుగ తెలుగుదేశం పార్టీకి ప్రధానం కావడంతో మంత్రులు ఎమ్మెల్యేలు దీనిపై దృష్టిపెట్టారని, విజయవంతం చేసేందుకు తరలిరావాలన్నారు.

**రితీష్ డ్డికి సముచిత స్థానం కల్పిస్తాం:**

తెలుగుదేశం పార్టీలో కష్టపడిపనిచేసిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక గుర్తింపు ఉంటుందని, అయితే బద్వేలు నాయకులు రితే ష్ రెడ్డికి స్థానం కల్పించడంలో ప్రభుత్వం దృష్టిపెట్టిందన్నారు. సరైన సమయంలో సరైన స్థానం కల్పించడం జరుగుతుందని కష్టపడిపనిచేసిన ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉంటుందన్నారు. రితే ష్ రెడ్డి ఈ ప్రాంత ప్రజలలో పాద యాత్రతో పాటు పార్టీని ముందుకు తీసుకెళ్లారని, కార్యకర్తలు అధైర్యానికి గురికాకుండా పనిచేశారన్నారు.

# ఫాక్షన్ రహిత పరిపాలన టీడీపీతోనే సాధ్యం

పులివెందుల,మే 25,(ప్రభాత వార్త):

పాక్షన్ రహిత పరిపాలన టీడీపీతోనే సాధ్యం అని ,కడప జిల్లాలో ఈ నెల 27,28,29 వ తేదీల్లో జరగనున్న మహానాడు పండుగ కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు అని ఎక్కడ చూసినా ప్రజలు మహానాడు కి వెళ్లి తీరాల్సిందే ప్రపంచానికి కడప గొప్పతనాన్ని వాటి విప్పడానికి ఎదురు చూస్తున్నారని రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసులు అన్నారు. మహానాడు కార్యక్రమానికి పులివెందుల నియోజక వర్గం నుంచి పెద్ద ఎత్తున పాల్గొని విజయ వంతం చేయాలని పార్టీ వర్గాలకు పిలుపు నిచ్చారు.

**జగన్ పాలనలో జరగని ఇరిగేషన్ అభివృద్ధి**

గత ఐదు సంవత్సరాల వైసీపీ పాలనలో ఇరిగేషన్ ప్రాజెక్టులు ఏవి కూడా పూర్తి చేయలేదు అని ప్రభుత్వ చీఫ్ విప్ ఆంజనేయులు అన్నారు. టిడిపి కార్యాలయం లో ఆదివారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ వైసీపీకి గత ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పిన వాళ్ళ తీరు మారలేదు అని ఇప్పటికే ఫ్యాక్షన్ రాజకీయాలతో పబ్బం గడుపుకోవాలి అని భావిస్తున్నారని అన్నారు.అందుకు నిదర్శనం సర్నాల్ జిల్లాలో టీడీపీ నాయకులను వైసీపీ నాయకులు హత్య చేయించడం అన్నారు.బాధిత కుటుంబ సభ్యులకు పార్టీ అండగా ఉంటుందని నిందితులను కఠినంగా శిక్షించడం జరుగుతుంది అన్నారు.మహానాడు ను విజయవంతం చేసే బాధ్యత ప్రతి ఒక్కరికీ వుందన్నారు.

**వచ్చే మహానాడు కల్లా వైకాపా ఖాళీ అవ్వడం ఖాయం**

జగన్ మీద కేసులు అన్ని విచారణకు వస్తున్నాయి వచ్చే ఎన్నికల్లో జగన్



పోటీకే అనర్హుడు అవుతాడు అని గాలి జనార్దన్ రెడ్డి లాగా జగన్ కూడా త్వరలోనే జైలుకు వెళ్తాడు అని లిక్కర్ కేసులో జగన్, వివేకానంద రెడ్డి హత్య కేసు లో అవినాష్ రెడ్డి జైలుకెళ్లడం తప్పదని వచ్చే మహానాడు కల్లా రాష్ట్రంలో వైకాపా ఖాళీ అవ్వడం ఖాయం అన్నారు.టీడీపీ కార్యాలయంలో మీడియా సమావేశంలో పులివెందుల నియోజకవర్గ ఇంచార్జి బీటెక్ రవి మాట్లాడుతూ మహానాడు పండుగ కోసం తెలుగు వారందరూ ఎదురుచూస్తున్నారని మహానాడుకు కడపజిల్లా సర్వాంగ సుందరంగా ముస్తాబైందని, మహానాడు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నాం అని మహానాడు పండుగ వచ్చే ప్రజలందరికీ అన్ని వసతులు ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. మహానాడుతో వైసీపీ నేతల వెన్నులో వణుకు మొదలైంది అందుకే కరోన అని చిల్లర రాజకీయాలు చేస్తున్నార న్నారు. జగన్ మోహన్ రెడ్డి పాలనలో ఒక్క ఎకరాకు కూడా సాగు నీరు ఇవ్వలేదు అని అన్నారు. మహానాడు కార్యక్రమానికి నియోజకవర్గ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

# బీటెక్ రవి అంటే అబద్ధం అబద్ధం అంటే బీటెక్ రవి

పులివెందుల,మే 25, ప్రభాతవార్త:

బిటెక్ రవి అంటే అబద్దం అబద్దం అంటే బీటెక్ రవి అని ,ఎన్ని అక్రమ కేసులు పెట్టిన వైయస్ జగన్మోహన్ రెడ్డి, వైయస్ అవినాష్ రెడ్డిలు కడిగిన ముత్యంలా బయటకి వస్తారు అని వైకాపా నాయకులు గోటూరు చిన్నప్ప,హాల్ గంగాధర్ రెడ్డి,రసూల్ తదితరులు అన్నారు.ఆదివారం మున్సిపల్ ఇన్చార్జి వైయస్ మనోహర్ రెడ్డి స్వగృహం నందు జరిగిన విలేకరుల సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిన్నప్ప, రాష్ట్ర మాజీ నూర్ భాష మాజీ చైర్మెన్ రసూల్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్ , రాష్ట్ర బూత్ కమిటీ నాయకులు చంద్రమోళి, పట్టణ కార్యదర్శి విజయ్ భాస్కర్ రెడ్డిలు మాట్లాడుతూ జిల్లాలో ఒక పసికూన పై అఘాయత్యం జరిగితే ఖండించే నోరు లేని ఒక పెద్దమనిషి త్వరలో జగన్ ,అవినాష్ జైల్ కు వెళ్తారు తద్వారా మా అరాచకాలు మరింత పేట్రేగుతాయి అని గొంతు చించుకుని అరవడం చూస్తే , ఆ పెద్దమనిషి కి పదవులపై అధినాయకుడి మెప్పు పై ఉన్న నిబద్ధత ప్రజా సమస్యల పై లేదు అని స్పష్టం అవుతోంది అన్నారు.జగన్ ,అవినాష్ అరెస్ట్ ల గురించి మాట్లాడకపోతే బీటెక్ రవి ని ప్రజల తో పాటు టీడీపీ నాయకత్వం కూడా మర్చిపోతుందని అందుకే రాష్ట్రం లో ఏ సమస్యలు లేనట్లు తన గుర్తింపు కోసం అబద్ధాలు ప్రచారం చేస్తూ ఉంటారు అన్నారు.వైసీపీ కార్యకర్త దగ్గర నుంచి వైసీపీ ఎమ్మెల్యే ఎంపీ చివరకు అధినేత వైయస్ జగన్ వరకు అందరిని అక్రమ కేసు లలో ఇరికించి జైలు కి పంపి ఇబ్బందులకు గురి చేస్తూ వుండటం రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరికి తెలుసు అన్నారు.జరగని మద్యం కుంభకోణాన్ని జరిగినట్లు,ఏ మాత్రం ఆధారాలు లేని ఒక కల్పిత కోణాన్ని సృష్టించి చిరుద్యోగులను బెదిరించి అబద్ధపు వాంగ్మూలాలు నమోదు చేసి కక్షపూరిత రాజకీయ కుట్ర తో జగన్ మోహన్ రెడ్డిని అరెస్ట్ చేయించాలని తాపత్రయ పడుతున్నారన్నారు. జగన్



మోహన్ రెడ్డి మొన్న ప్రెస్ మీట్ పెట్టి చాలా విపులంగా మద్యం అమ్మకాల గురించి నిజాలు నిర్భయంగా కళ్ళకు కట్టినట్టు మాట్లాడితే ఇంతవరకు దానికి టీడీపీ నుంచి కౌంటర్ ఇచ్చే నాథుడే లేడన్నారు.ఇకపోతే వివేకానంద రెడ్డి హత్య కేసు లో ఏదో సెల్ టవర్ శాస్త్రీయత అంటూ అధికార పార్టీ పెద్దలంతా కలిసి ఢిల్లీ స్థాయిలో రాయించిన అఫిడవిట్ లో సంతకం పెట్టిన అధికారి కంటే బిటెక్ రవికే ఎక్కువ శాస్త్రీయత తెలిసినట్లు మాట్లాడుతున్నారన్నారు. దానిలో పులివెందుల లో ఉన్నదే 4 టవర్ లు దాదాపు 80 వేల మంది ఆ టవర్ డంప్ క్రిందే ఉంటారు, దాదాపు వైఎస్ కుటుంబీకుల స్వగృహాలు తో పాటు 10 వేల గృహాలు ఉన్న భాకరాపురం లో హత్య జరిగితే భాకరాపురం టవర్ క్రింద ఉన్న 10 వేల గృహాల లో నివసించే వారంతా హత్యతో సంబంధం ఉన్నవారు అవుతారా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా వైసీపీ నాయకులు జైలుకు పంపితే తప్ప మీ భవితవ్యం ఉండదు అనే భావన లోనుంచి బయటకు వచ్చి ప్రజా సమస్యలపై, పులివెందుల అభివృద్ధి పై దృష్టి పెట్టాలని టిడిపి నాయకులకు హితవు పలికారు.

# సభ్యత్వ కిట్లను పంపిణీ చేస్తున్న అతికారి కృష్ణ

సిద్దవటం మే 25 ప్రభాతవార్త



కార్యకర్తలకు భరోసా కల్పించేందుకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఏ రాజకీయ పార్టీ ఆలోచించని విధంగా క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం ఏర్పాటు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి దాని ద్వారా ఎన్నో ప్రయోజనాలు కలిగేలా చర్యలు తీసుకున్నారని రాజంపేట జనసేన పార్టీ పార్లమెంటు సమన్వయకర్త అతికారి కృష్ణ అన్నారు. ఆదివారం మండలంలోని మాధవరం1లోని పార్వతిపురం, ఎస్ కే ఆర్ నగర్ హరిజనవాడ ఉప్పరపల్లె గ్రామాల్లో జనసేన క్రియాశీలక సభ్యత్వ కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ పార్లమెంటు సమన్వయకర్త అతికారి కృష్ణ హాజరయ్యారు. ముందుగా జనసేన రాష్ట్ర చేనేత వికాస కార్యదర్శి రాటాల రామయ్య అతికారి కృష్ణను ఘనంగా సన్మానించి చేనేత చీరను అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జనసేన పార్టీకి దశాబ్ద కాలంగా గ్రామస్థాయిలో అంకితభావంతో పనిచేస్తున్న జన సైనికుల కోసం వారి కుటుంబాలను రక్షించాలన్న ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రారంభించిన క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమం గొప్పదని ఈ సభ్యత్వం ద్వారా ప్రతి సభ్యుడికి రూ.5 లక్షల రూపాయల ప్రమాద బీమా,ప్రమాదంలో గాయపడిన వారికి వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 50 వేలు అందే విధంగా తాపత్రయాన్ని స్పష్టం చేశారు. క్రియాశీలక సభ్యత్వాలు విజయవంతంగా ప్రచారం చేసి ప్రజల్ని చైతన్య పరచడంలోక్రియాశీలక వాలంటీర్లు అహర్నిశలు శ్రమించారన్నారు. గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి వారు చేస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు.పవన్ కళ్యాణ్ నిజాయితీపై నమ్మకంతో పార్టీ కోసం పనిచేస్తున్న వారిని ఎప్పుడూ జనసేన పార్టీ ఆదరిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలోఅతికారి చిన్న వెంకటయ్య ఎన్నారై చంద్ర విజయ్ శ్రీకాంత్ మహబూబ్ బాషా కూటమి నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం:

ఒంటిమిట్ట మే 25( ప్రభాతవార్త)



మండల కేంద్రమైన ఒంటిమిట్ట జడ్పీ ఉన్నత పాఠశాలలో 1993, 94 సంవత్సరంలో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ కలయికతో స్నేహపూర్వకంగా ఆదివారం పాఠశాలలో ఆత్మీయ పరిచయ సమావేశం అధ్యాపకుల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల పూర్వ విద్యార్థులు అధ్యాపకులకు పూర్ణకుంభ స్వాగతం పలికి పూలమాలవేసి బజంత్రీల మధ్య సమావేశ వేదిక వద్దకు తీసుకురావడం జరిగింది. అనంతరము పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆలింగనం చేసుకొని కుశల ప్రశ్నలు వేసుకుంటూ సంతోషంగా ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సమావేశంలో విద్యార్థులు అధ్యాపకులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన మంచి అలవాట్లను విద్యాబుద్ధులను నేర్పించిన తమ ఉన్నత శిఖరాలకు వారదులుగా నిలిచిన అధ్యాపకులకు పాదాభివందనం గావించి సత్కరించడం జరిగింది. అధ్యాపకులు మాట్లాడుతూ మంచి విద్యను అభ్యసించి ఉన్నత స్థానంలో విద్యార్థులు నిలచి ఉన్నందున ఎంతో సంతోషంగా ఉందని ఈనాడు పాఠశాల లోని ఆత్మీయ సమావేశంలో అందరిని కలిపినందుకు తమకెంతో సంతోషంగా ఉందని ఈ కార్యక్రమము కలయిక జీవితాంతం గుర్తుండిపోతుందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థిని విద్యార్థులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# లారీ ట్యాంకు నుంచి డీజిల్ చోరీ

ముద్దనూరు, మే 25, ప్రభాతవార్త:

కడప తాడిపత్రి ప్రధాన జాతీయ రహదారి లోని గంగాదేవి పల్లె గ్రామ సమీపంలో లారీ డ్రైవర్ స్థానికుడు కావడంతో రహదారి పక్కన ఆపి వెళ్లిన సమయంలో ఆగి ఉన్న లారీ నుంచి సుమారు మూడు వందల లీటర్ల డీజిల్‌ను శనివారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు దొంగలించకపోయినట్లు వాహనదారుడు మరియు స్థానికులు తెలిపారు. ఉన్నతాధికారులు చొరవ తీసుకొని ఇలాంటి దొంగతనాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరారు.

# వైసీపీ మైనార్టీ అధ్యక్షులుగా వేంపల్లె ఖాదర్ బాషా

కలికిరి, మే 25, ప్రభాతవార్త:



కలికిరి మండలం వైసీపీ మైనార్టీ సెల్ అధ్యక్షులుగా కలికిరి మేజర్ పంచాయతీ వార్డు మెంబర్ వేంపల్లె ఖాదర్ బాషాను నియమిస్తూ వైసీపీ అధ్యక్షుడు వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. వేంపల్లె ఖాదర్‌బాషా పీలేరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డికి వీరవిధేయుడుగా ఉంటూ వైసీపీ బలోపేతానికి కృషి చేస్తున్నారు. అదే విదంగా రాజంపేట పార్లమెంటు ఎంపీ వెంకట మిథున్‌రెడ్డి ప్రథమ అనుచరుడిగా ఉంటూ వైసీపీ బలోపేతానికి కృషి చేస్తున్నారు. ఆయన సేవలను గుర్తించి వైసీపీ అధిష్టానం కలికిరి మండలం వైసీపీ మైనార్టీ సెల్ అధ్యక్షులుగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా వేంపల్లె ఖాదర్‌బాషా ప్రభాతవార్తతో మాట్లాడుతూ తనపై నమ్మకంతో నియమించిన వైసీపీ అధ్యక్షులు జగన్ మోహన్‌రెడ్డి, పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి రాజంపేట పార్లమెంటు ఎంపీ వెంకట మిథున్‌రెడ్డికి, వైసీపీ సీనియర్ నాయకులు నల్లారి తిమ్మారెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. వైసీపీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

# వైసీపీ క్రిస్టియన్ సెల్ అధ్యక్షులుగా కృష్ణమూర్తి

కలికిరి, మే 25, ప్రభాతవార్త:



కలికిరి మండలం క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులుగా కలికిరి ఇందిరమ్మ కాలనికి చెందిన ఊటుపల్లి కృష్ణమూర్తిని నియమిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. ఊటుపల్లి కృష్ణమూర్తి పీలేరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డికి ప్రథమ అనుచరుడిగా ఉంటూ వైసీపీ బలోపేతానికి కృషి చేశారు. రాజంపేట పార్లమెంటు ఎంపీ వెంకట మిథున్‌రెడ్డి విజయానికి అదే విధంగా పీలేరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే విజయానికి తన వంతు కృషి చేశారు. ఆయన సేవలను వైసీపీ అధిష్టానం గుర్తించి కలికిరి మండలం క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులుగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాడి కలికిరి మండలంలో వైసీపీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన వైసీపీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# పాలకొండ్రాయుడు సంస్మరణ సభ

చిన్నమండెం మే 25 ప్రబాత వార్త:



రాయచోటి టిడిపి కురువృద్ధుడు మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎంపీ దివంగత నేత సుగవాసి పాలకొండ్రాయుడు సంస్మరణ సభను ఆదివారం మండలంలోని దిగవ గొట్టువీడు గ్రామం హరిజనవాడలో ఘనంగా నిర్వహించారు.ఈ సంస్మరణ సభ కార్యక్రమానికి గ్రామస్థుల ఆహ్వానం మేరకు ఆయన తనయుడు సుగవాసి ప్రసాద్ బాబు హాజరయ్యారు. బడుగు బలహీన వర్గాలకు పాలకొండ్రాయుడు రాజకీయంగా మరియు ఆర్థికంగా ఎదిగేటందుకు ఎంతో కృషి చేశాడని గ్రామస్తులు పాత రోజులను గుర్తు చేసుకుని భావోద్వేదానికిలోనయ్యారు. ఈ సందర్భంగా ప్రసాద్ బాబు మాట్లాడుతూ తన తండ్రి వేసిన అడుగుజాడల్లోనే ముందుకు వెళ్లి బడుగు బలహీన వర్గాలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ మీకు ఏ అవసరం వచ్చినా నేనుంటానంటూ భరోసా కల్పించారు.

# చీడపీడలు దరిచేరకుండా అమ్మవారికి బోనాలు



బద్వేలు, మే 25, ప్రభాత వార్త

పట్టణంలోని గ్రామదేవత అయిన పోలేరమ్మకు కోటవీధి, మిద్దెల వారి పాలెం వీధులలో చల్లపోసే కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోకి ఎలాంటి చీడపీడలు దరిచేరకుండా పోలేరమ్మకు ఆదివారం ఘనంగా బోనాలు సమర్పించారు. గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ఆదివారంతో ముగిసింది. శుక్రవారం నుంచి ప్రారంభమైన ఈ కార్యక్రమంలో వీధిలోని మహిళలందరూ భక్తి శ్రద్ధలతో చల్లని సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు. చివరి రోజు అయిన ఆదివారం కూడా తప్పెట వాయిద్యాల నడుమ అమ్మవారికి బోనాలు కాయ, కర్పూరం అందించి తమ భక్తిని చాటుకున్నారు. వార్డు ప్రజలందరూ ఎంత సంతోషంగా ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారు తమనీ చల్లగా చూడాలని, పాడి పంటలు సమృద్ధిగా చేతికందేలా చూడాలని వేడుకున్నారు.

# బీసి సంక్షేమ సంఘం నూతన కమిటీ ఏర్పాటు

వేంపల్లె మే,25 :(ప్రభాత వార్త)





జాతీయ బిసి సంక్షేమ సంఘం జిల్లా నూతన కమిటీని ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర అధ్యక్షుడు వనమాల శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం వేంపల్లెలో నూతన కమిటీకి సంబంధించి నియామక పత్రాలను అందజేశారు. జిల్లా గౌరవాధ్యక్షునిగా బత్తల ఆది నారాయణ, జిల్లా అధ్యక్షునితో పాటు యువజన విభాగం అధ్యక్షునిగా చల్లా బాలాజీ నియామకం అయ్యారు. జిల్లా సంయుక్త కార్యదర్శి బత్తల చలపతి, ప్రచార కమిటీ ఛైర్మన్ నాగేశ్వరరావు, కమిటీ సభ్యుడు వెంకట సుబ్బయ్య, పులివెందుల నియోజకవర్గం గౌరవ అధ్యక్షుడు రత్తయ్య, అధ్యక్షుడు వల్లెపు బుజ్జిబాబు, ఉపాధ్యక్షుడు రామచంద్ర, ప్రచార కమిటీ ఛైర్మన్ గా గంగోజీ నియమితులయ్యారు. అలాగే వేంపల్లె మండల అధ్యక్షుడు వల్లెపు వెంకట సుబ్బయ్య, ఉపాధ్యక్షుడు భాస్కర్ రెడ్డప్ప లను నియమించారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు వనమాల శ్రీనివాసరావు మాట్లాడుతూ నూతనంగా నియమితులైన కమిటీ సభ్యులు జిల్లాలోని అన్ని బిసి కులాలను కలుపుకొని ఐక్యతకు పాటుపడాలని, బిసి సంక్షేమ సంఘం అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. అంతేకాకుండా ఆయా జిల్లాల్లో బిసి సంక్షేమ సంఘం బలోపేతానికి తమ వంతు సహకారం అందించాలని సూచించారు. బీసిల అభ్యున్నతి, సంక్షేమానికి ప్రత్యేక మంత్రిత్వ శాఖను, బిసిల రక్షణ చట్టం ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎన్.సురేంద్ర రాజ్, మంచూరి వెంకట సుబ్బారెడ్డి, వడ్డెర సంఘం అధ్యక్షులు సంటన్న, మల్లికార్జున, ఆయా బీసీ కులాల నాయకులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ ఆశయాలకు దూరమవుతున్న పార్టీ



వేంపల్లి: మే 25 (ప్రభాత వార్త):

తెలుగు దేశం పార్టీ రోజు రోజుకూ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు అయిన స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశయాలకు,ఆదర్శాలకు దూరమవుతూ వుందనీ రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి అన్నారు. ఆదివారం వేంపల్లి లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ తెలుగు భాష కోసం,తెలుగు జాతి కోసం, తెలుగు వారి ఆత్మ గౌరవం కోసం ఆనాడు స్వర్గీయ ఎన్టీఆర్ రాజకీయ పార్టీని స్థాపించారు అన్నారు. పార్టీ పేరును కూడా తెలుగు దేశం అని పెట్టారు. దురదృష్ట వశాత్తూ చంద్ర బాబు పాలనలో పాఠశాల విద్య లో తెలుగు మాధ్యమం లేదు. తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఏర్పాటైన ఆంధ్ర ప్రదేశ్‌లో పాఠశాల విద్యలో తెలుగు మాధ్యమాన్ని రద్దు చేస్తూ గత వైకాపా ప్రభుత్వం జీవో 85 జారీ చేసింది.తాము అధికారంలోకి వస్తే జీవో 85 ను రద్దు చేసి పాఠశాల విద్యలో తెలుగు మాధ్యమాన్ని పునరుద్ధరిస్తామని చంద్రబాబు చెప్పారు. అధికారంలోకి వచ్చి 11 నెలలు దాటినా ఆ జీవో 85 ను రద్దు చేయ లేదు. మరింత పకడ్బందీగా అమలు చేస్తున్నారు.పొరుగు రాష్ట్రాలైన తమిళ్నాడు, కర్నాటక,ఒరిస్సా లలో తెలుగు మాధ్యమం పాఠశాలలు వున్నాయి.మన రాష్ట్రం లో లేకపోవడం సిగ్గు చేటు. వైద్య విద్యలో క్యాపిటేషన్ ఫీజ్ వుండకూడదు.ప్రతిభకు పట్టం కట్టాలి అని ఎన్.టి.ఆర్ చెప్పారు. అందుకు పూర్తి విరుద్ధంగా చంద్ర బాబు పాలన సాగుతోంది. పులివెందుల, పెనుగొండ,మదన పల్లి, ఆదోని, మార్కాపురం పార్వతీపురం, అమలాపురం, బాపట్ల, నర్సీపట్నం తదితర ప్రభుత్వ మెడికల్ కళాశాలను ప్రైవేట్ పరం చేయాలని చంద్ర బాబు ప్రభుత్వం నిర్ణయించడం గర్హనీయం. దీనివలన పేద విద్యార్థులు వైద్య విద్యకు దూరం అవుతారు. ప్రతిభకు పాడె కట్టడమే అవుతుంది. తెలుగు గంగ, గాలేరు నగరి, హంద్రీ నీవా,సాగునీటి ప్రాజెక్టులు యన్టీఆర్ మానస పుత్రికలు.కాంగ్రెస్ ప్రభుత్వాలు సాగునీటి రంగానికి 15 శాతం నిధులు కేటాయించి, ఖర్చు చేసి సింహ బాగం పూర్తి చేశాయి.వైకాపా,టిడిపి ప్రభుత్వాలు సాగునీటి రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశాయి.ఈ ఆర్థిక సంవత్సరం లో కేవలం 3.5 శాతం నిధులు మాత్రమే కేటాయించడం జరిగింది.యన్టీఆర్ పట్ల తెలుగు దేశం పార్టీ నాయకులకు గౌరవం వుంటే ఈ క్రింద పేర్కొన్న అంశాలను అమలు చేయాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు. 1.జీవో 85 ను రద్దు చేసి పాఠశాల విద్యలో తెలుగు మాధ్యమాన్ని పునరుద్ధరించాలి.లేదా పార్టీ పేరును ఇంగ్లీష్ దేశం గా మార్చాలి. 2.వైద్య విద్యను ప్రైవేట్ పరం చేయవద్దు. 3.సాగునీటి రంగానికి బడ్జెట్ లో 15 శాతం నిధులు కేటాయించి ఖర్చు చేయాలి. మీడియా సమావేశం లో పులివెందుల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త ధ్రువ కుమార్ రెడ్డి,వేంపల్లి మండల శాఖ అధ్యక్షుడు రామ కృష్ణ, వేముల మండల శాఖ అధ్యక్షుడు వెంకటేష్, చక్రాయపేట మండల శాఖ అధ్యక్షుడు రామాంజనేయ రెడ్డి, ఉత్తన్న,నాగరాజు, రమణ, వినయ్,వేమయ్య, వేమా రాజా, బద్రి, సాయి, రవి తదితరులు పాల్గొన్నారు.

# మురికి కూపంగా బద్వేలు మున్సిపాలిటీ

## నెలల తరబడి పేరుకుపోయిన చెత్త

## కొద్దిపాటి వర్షానికే రోడ్డుపైకి చేరిన డ్రైనేజీ నీరు

## పట్టించుకోని అధికారులు



బద్వేలు. మే 25 (ప్రభాతవార్త):

బద్వేలు మున్సిపాలిటీ మురికి కూపంగా మారి వార్డులలో చెత్తకు పేరుకుపోయి ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎక్కడచూసినా వార్డులలో చెత్త పేరుకు పోతుండడంతో దుర్వాసన వెదజల్లి, వందుల సంచారంతో రోగాలు దరిచేరుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోరుమామిళ్ల రోడ్డు లోని మసీదు వద్ద, కోటవీది, తదితర వీధులలో గత నెలరోజులలో చెత్తను తొలగించకపోవడంతో పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతోంది. ఆ చెత్తలో పందులు, కుక్కలు సంచరిస్తుండడంతో రోడ్డు పైకి పాదచారులకు ఇబ్బందికరంగా మారింది. అలాగే కృష్ణా కాంప్లెక్స్ రామాంజనేయనగర్ వార్డులో డ్రైనేజీ నీరు రోడ్డు పై ప్రవహిస్తోంది. కొద్దిపాటి వర్షాలకే బద్వేలులో ఎక్కడ చూసిన చెత్త పేరుకుపోయింది. సుమిత్రా నగర్లోని ప్రదీప్ స్కూల్ సమీపంలో డ్రైనేజీలో పూడిక తీయకపోవడంతో ఆదివారం కురిసిన కొద్దిపాటి వర్షానికే డ్రైనేజీ నీరు రోడ్డుపై ప్రవహించి ప్రజలకు ఇబ్బందిగా మారింది. అలాగే పట్టణంలోని కొన్ని ప్రాంతాలలో నెలలకొద్ది చెత్త నిల్వ ఉన్నా పట్టించుకోకపోవడం పట్ల అధికారులు ఉన్నా రా, లేదా అన్నట్లుగా ప్రజలు వారి తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన రహదారులపై మున్సిపల్ అధికారులు దృష్టిపెట్టినంతగా వార్డులలో దృష్టిపెట్టడం లేదని, దీని వలన చెత్త నిల్వలు పేరుకుపోయి ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టి చెత్తను తొలగించాలని కోరుతున్నారు.



# యోగాతో ఆరోగ్య భాగ్యం...!!.. కెంఎసి కమీషనర్ మనోజ్ రెడి

కడప, మే 25: ప్రభాతవార్త.

మన దినచర్యలో యోగా ఒక భాగంగా మారితే ఆరోగ్య భాగ్యం సిద్ధిస్తుంది.. కెంఎసి కమిషనర్ మనోజ్ రెడ్డి పేర్కొన్నారు..యోగాంధ్ర మహోత్సవాల్లో భాగంగా... ఆదివారం ఉదయం కడప ఆర్ట్స్ కళాశాల ఎదుట మాస్టర్ ట్రైనర్లచే యోగాసనాలపై అవగాహన, శిక్షణ ఇవ్వడం జరిగింది జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కెఎంసి కమిషనర్ మనోజ్ రెడ్డి, కడప ఆర్డీవో జాన్ ఇర్విన్ లు హాజరయ్యారు..... ఈ సందర్భంగా కెఎంసి కమిషనర్ మాట్లాడుతూ.. జూన్ 21న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని "యోగాంధ్ర క్యాంపెన్ 2025" మాసోత్సవాలు మే 21 నుండి జూన్ 21 వరకు నిర్వహించడం జరుగుతోందన్నారు. అందులో భాగంగా యోగా వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలను విశదీకరిస్తూ.. యోగా పై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించే కార్యక్రమంలో జూన్ 21న విశాఖలో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటారన్నారు. ఇందులో భాగంగా జిల్లాలో





మే 21వ తేదీ నుండి జూన్ 21వ తేదీ వరకు యోగాంధ్ర 2025 క్యాంపెయిన్ ను నెల రోజులపాటు "యోగా మంత్" గా నిర్వహించడం జరుగుతోందన్నారు. యోగా సాధనతో మానసిక సమస్యలకు, శారీరక రుగ్మతల నుండి విముక్తి లభిస్తుందన్నారు. మంచి ఫలితాలు ఇస్తుందన్నారు. యోగా దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ యోగాసనాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. యోగా ఆసనాలు వేయడం ద్వారా.. క్రమశిక్షణ, మెరుగైన జీవన విధానం అలవడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ యోగాని నిత్యజీవితంలో భాగం చేసుకోవాలని, జిల్లా యంత్రాంగం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో విస్తృతంగా పాల్గొనాలని కోరారు.అనంతరం యోగా ట్రైనర్లు కార్యక్రమానికి హాజరైన వారితో.. ప్రోటోకాల్ ప్రకారం యోగాసనాలు వేయించారు... నేత్ర క్యాన్సర్ పై అవగాహన..:స్థానిక ఎల్.వి.ప్రసాద్ నేత్ర పరిశోధన కేంద్రం వైద్యులు డా. కావ్య మాధురి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. నాగరాజులు.. చిన్న పిల్లల్లో వచ్చే ఐ క్యాన్సర్ పై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.. అనే విషయాలను వివరించడం జరిగింది. అనంతరం ఆర్ట్స్ కళాశాల నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు మారథాన్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కెఎంసి అదనపు కమిషనర్ రాకేష్ చంద్ర, డిపివో రాజ్యలక్ష్మి, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆయుష్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

సిద్ధవటం మే 25 ప్రభాతవార్త



మండలంలోని, టక్కోలు గ్రామం ఎస్సీ కాలనీ మహిళ బుచ్చనపల్లి నాగదేవికి సీఎం రిలీఫ్ ఫండ్ 32466 సంబంధించి చెక్కును ఆదివారం వారి స్వగృహంలో అందజేశారు ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ కార్యదర్శి నాగ ముని రెడ్డి మాట్లాడుతూ అనారోగ్యాలతో బాధపడుతున్న నాగదేవికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందించామని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఎంతోమంది అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఆర్థికంగా చేయూత కల్పించడం, వారి కుటుంబాలకు భరోసా కల్పిస్తున్నారని పార్లమెంట్ కార్యదర్శి నాగ మునిరెడ్డి తెలిపారు

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ముద్దనూరు, మే 25, ప్రభాతవార్త:

పట్టణ పరిధిలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 1989 90 మధ్యకాలంలో పదవ తరగతి విద్యను అభ్యసించినటువంటి పూర్వ విద్యార్థులు అప్పటి ఉపాధ్యాయులను పాత బస్టాండ్ ఆవరణ నుంచి మేళ తాళాలతో ర్యాలీగా పాఠశాల ఆవరణ వరకు తీసుకువచ్చి పూర్వ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ అప్పటి జ్ఞాపకాలను గుర్తుచేసుకొని ఎక్కడో స్థిరపడి ఇక్కడికి వచ్చి తమ పాఠశాలలో గడిపిన మధుర క్షణాలను గుర్తు చేసుకుంటూ ఆనంద ఉత్సాహంలో మునిగితేలారు. 35 సంవత్సరాల అనంతరం పూర్వ విద్యార్థులందరూ కలిసిన మధుర క్షణాలలో పాఠశాల అభివృద్ధి కొరకు 50,116 పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజబాబుకు అందజేసినట్లు పూర్వ విద్యార్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సివి ప్రసాద్ మాబు, భారతి, రమాదేవి పాఠశాల ప్రస్తుత ఉపాధ్యాయులు అన్వర్ భాష, పిడి మాధవరెడ్డి పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లికి 101 బిందెల నీటితో అభిషేకం

ముద్దనూరు, మే 25, ప్రభాతవార్త:



పాడిపంటలతో రైతులు సుభిక్షంగా ఉండాలని సకాలంలో వర్షాలు పడి రైతులు సాగుచేసిన పంటలు మంచి దిగుబడులు పొంది రైతులు సంతోషంగా ఉండాలని ఆదివారం నాడు మండలంలోని గంగాదేవి పల్లె గ్రామంలో మహిళలు కలిసి గంగమ్మ తల్లికి 101 బిందెల నీటితో అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేపట్టారు. గ్రామస్తులు తెలిపారు ఈ కార్యక్రమంలో మహిళలు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చింతకాయల విజయ్‌కు ఘన సత్కారం

ప్రొద్దుటూరు మే 25 ప్రభాతవార్త



ఎంతో ప్రతిష్టాత్మకంగా కడపలో నిర్వహిస్తున్న తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమ ఏర్పాట్లలో భాగంగా కడపకు విచ్చేసిన రాష్ట్ర ఐ టీడీపీ అధ్యక్షులు చింతకాయల విజయ్ ప్రొద్దుటూరు ఐటీడీపీ సభ్యులు ఆదివారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మహానాడు ప్రాంగణంలో ప్రతినిధుల నమోదు సందర్భంగా స్థానిక ఐటీడీపి సభ్యులు ఖతిబ్ శంషుద్దీన్, ఫరూక్, మురళి, బొమ్మిశెట్టి చిన్న, రామకృష్ణ శివారెడ్డిలు ఆయనను కలిశారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా కృషి చేయాలని వారు ఆకాంక్షించారు.

## టిడిపి మహానాడుకు గుర్తింపు కార్డులు పంపిణీ

పెద్దమండెం మే 25 ప్రభాతవార్త



గుర్తింపు కార్డులు పంపిణీ చేస్తున్న టిడిపి మండల నాయకులు

ఈనెల 27. 28. 29 తేదీలలో కడపలో జరుగు మహానాడు సభకు మహానాడు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు సభ్యత్వ నమోదు చేసిన గుర్తింపు కార్డులను ఆదివారం మండల నాయకులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు సుమన్ బీటెక్ నారా గంగాధర తుమ్మల మహేశ్వరలు ఇంటింటికి తిరిగి సభ్యత కార్డులను పంపిణీ చేశారు. రేపు జరుగు కార్యక్రమానికి అందరూ హాజరుకావాలని పిలుపునిచ్చారు మహానాడుకు వెళ్లడానికి అన్ని సదుపాయాలతో వాహనాలను ఏర్పాటు చేశామని ప్రతి ఒక్క కార్యకర్త నాయకుడు హాజరుకావాలని ఈ సందర్భంగా వారికి గుర్తింపు కార్డులు పంపిణీ చేసి మహానాడు జయప్రదం చేయాలని కోరారు.

## విభజన హామీలు అమలు గురించి చర్చించాలి

### రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆర్ఎస్ఓ డిమాండ్

ఎడ్యుకేషన్ మే 25 ప్రభాతవార్త:

కడపలో జరగనున్న మహానాడులో విభజన హామీలు శ్రీబాగ్ ఒప్పందం రాయలసీమ అభివృద్ధిపై చర్చ జరగాలని రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్ కోరారు. వెనకబడ్డ రాయలసీమ ప్రాంతం కోస్తా ప్రాంతంతో సమానమయ్యే వరకు సాగునీటి సరఫరా విషయంలో రాయలసీమ ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇవ్వాలి. రాయలసీమకు గత 100 సంవత్సరాలుగా అన్యాయం జరుగుతూనే ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ముఖ్యమంత్రి వచ్చినా రాయలసీమ ప్రాంత డిమాండ్లను ఎటువంటి పరిశ్రమలు కానీ పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను కానీ నిర్మించడంలో వెనుకడుగు వేస్తూ ఇక్కడి ఓట్లు సీట్లను మాత్రమే ఉపయోగించుకుంటున్నారు తప్పా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడంలో పూర్తిస్థాయిలో నిర్లక్ష్యం వహిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాయలసీమమలో పెట్టాల్సిన స్టీల్ ప్లాంట్ కానీ పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను నిర్మించి ఈ ప్రాంత ముఖ్యమంత్రిగా న్యాయం చేయాలని, లేనిపక్షంలో ఉద్యమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు.

## వైభవంగా దిగువ గిండి గంగమ్మ జాతర

తంబళ్లపల్లె మే 25 ప్రభాతవార్త ః



తంబళ్లపల్లె మండలం గోపి దిన్నె పంచాయతీ దిగువ గిండి గంగమ్మ జాతర గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో ఆదివారం వైభవంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలంకరణ తో పాటు అమ్మవారికి ప్రత్యేక పుష్పాలంకరణ, అర్చనలు, అభిషేకాలు, ధూప దీప నైవేద్యాలు, కర్పూర హారతులు సమర్పించారు. పంచాయతీలోని మహిళలు అమ్మవారికి దీలు బాణాలు సమర్పించారు. రాత్రికి చాందిని బండ్ల మెరువణులు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు సోమవారం అమ్మవారి మెరువణి ఉత్సవం జరుగుతుందన్నారు.

## వాహనాలు తనిఖీ నిర్వహించిన ఎస్పై

రామసముద్రం మే 25 ప్రభాతవార్త



మండల కేంద్రంలో వాహనాలు తనిఖీ నిర్వహించారు. ఆదివారం వాహనాలను తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్పై రవికుమార్ మాట్లాడుతూ వాహన ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులు లేదా వాహన యజమానిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనం నడపాలన్నారు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్పై రవికుమార్ తెలిపారు. మద్యం సేవించి వాహనం నడిపి పట్టుబడితే ఎంతటి వారినైన ఉపేక్షించమన్నారు. వాహనాలు తనిఖీలో పాల్గొన్నా ఎస్పై రవికుమార్,సిబ్బంది పాల్గొన్నారు.

## తిరుణాల మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

సుండుపల్లె, మే 25, ప్రభాతవార్త :



మండల పరిధిలోని వానరాచపల్లి బిడికీ సమీపంలో వెలసిన మారెమ్మ తిరుణాల మహోత్సవంలో ఆదివారం వైయస్సార్సీపి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు మరియు రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమరనాథ్ రెడ్డి పాల్గొని, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన పాపన్న గారి పల్లి గ్రామంలో వెలసిన ఏపూరమ్మ తల్లి జాతర మహోత్సవంలో పాల్గొని అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామస్తులతో మమేకమై వారి బాగోగులను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ రామస్వామి రెడ్డి, చిన్న గొల్లపల్లి సర్పంచ్ రామ జయచంద్ర, జిల్లా గిరిజన విభాగం అధ్యక్షుడు చంద్ర నాయక్, రాజశేఖర్ నాయక్, జేసిఎస్ కన్వీనర్ రెహమాన్ ఖాన్, మోహన్ రెడ్డి,బాబు రెడ్డి, శేఖర్ రెడ్డి తో పాటు వైఎస్ఆర్సిపి నాయకులు మరియు గ్రామల ప్రజలు పాల్గొన్నారు.

## టిడిపి తొలి మహిళ అధ్యక్షురాలు సరస్వతమ్మ

తంబళ్లపల్లె మే 25 ప్రభాతవార్త ః



మండలం బాలిరెడ్డిగారిపల్లెలో తొలిసారిగా తెలుగుదేశం పార్టీ మహిళా గ్రామ కమిటీ అధ్యక్షురాలుగా సరస్వతమ్మ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, సిద్ధమ్మ తెలిపారు. ఆదివారం తంబళ్లపల్లె టిడిపి ఇంచార్జ్ జయచంద్రారెడ్డి ఆదేశాల మేరకు జరిగిన ఎన్నికల్లో ఉపాధ్యక్షులుగా రమేష్, ప్రధాన కార్యదర్శిగా వెంకటరమణ, ఎద్దులవారి పల్లి అధ్యక్షుడుగా జే. నారాయణ, ఉపాధ్యక్షుడుగా శివకుమార్, ప్రధాన కార్యదర్శిగా ఉమాపతి, రేణిమాకులపల్లి అధ్యక్షుడిగా టీ మధుకర్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా వెంకటరమణ, ప్రధాన కార్యదర్శిగా వాహీదా భాను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మూడు పంచాయతీల నూతన కార్యవర్గం జయచంద్ర రెడ్డి, రెడ్డప్పరెడ్డి, నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతూ టిడిపి బలోపేతానికి తమ శాయశక్తుల కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు తరుగు శివారెడ్డి, ఆదిరెడ్డి, శివరాం, వెంకట్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, అప్ప స్వామి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, చిన్న రెడ్డి, మాధవరెడ్డి, భాస్కర్ రెడ్డి, మధుకర్ రెడ్డి, నరసింహులు నాయుడు, రాధా శెట్టి, ధన శేఖర్, నిజాముద్దీన్, రమణ, శివ కుమార్, నాగ సుబ్బారెడ్డి, హేమంత్, దిలీప్, సురేష్, కృష్ణప్ప, శివన్న, మల్లయ్యలు పాల్గొన్నారు.

## మహానాడును జయప్రదం చేయండి

కురబలకోట, మే 25 ప్రభాతవార్త



తంబళ్లపల్లి నియోజకవర్గం ముదివేడు గ్రామ పంచాయితీలో తంబళ్లపల్లి టిడిపి ఇంచార్జి దాసరిపల్లి జయచంద్ర రెడ్డి ఆదేశాల మేరకు తెలుగు దేశం పార్టీ సభ్యత్వ ఐడెంటిటీ కార్డులను తెలుగు దేశం సభ్యులకు పంపిణి చేసి కడపలో ఈ నెల 27,28, 29 తేదిలలో జరుగు పసుపు పండుగ మహానాడు కు ఇంచార్జి దాసరిపల్లి జయచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్లి దిగివిజయం చేయాలనీ తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి అయూబ్ బాషా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ ప్రమాణాలతో 31న ఎడిఫై స్కూల్ ప్రారంభం

ప్రొద్దుటూరు, మే 25, ప్రభాతవార్త:




ప్రొద్దుటూరు లో అందుబాటు ఫీజులు అంతర్జాతీయ ప్రమాణాలతో ఎడిఫై స్కూల్ ను ఏర్పాటు చేస్తున్నామని స్కూల్ యాజమాన్యం అమరనాథరెడ్డి, గురు దేవ్ రామిరెడ్డి, ప్రిన్సిపాల్ ఇలియా వాయిలెట్ తెలిపారు. ఆదివారం స్థానిక కొర్రపాడు రోడ్డు లోని ఆదిత్యా రామ్ షాపింగ్ కాంప్లెక్స్ లోని ఎడిఫై స్కూల్ కార్యాలయం నందు వారు విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ కడప జిల్లాలో అత్యుత్తమ ప్రమాణాలతో కూడిన విద్యను పిల్లలకు అందించాలనే ఆలోచనతో చాలా మంది తల్లిదండ్రులు వారి పిల్లలను చిన్ననాటి నుండే సుదూర ప్రాంతాలకు పంపి వారి మధ్య అనుబంధాన్ని కోల్పోతున్నారని, ఈ తరుణంలో ప్రొద్దుటూరు పట్టణంలోనే తల్లిదండ్రులు కోరుకునే అన్ని రకాల వసతులు, అంతర్జాతీయ ప్రమాణాలతో పాఠశాల ఏర్పాటు చేసి వారి మధ్య ఆ అనుబంధం చెరగకుండా కనీసం ఇంటర్మీడియట్ వరకు విద్య అందించడమే తమ సంస్థ ధ్యేయమని వివరించారు. 10 ఎకరాలలో పాఠశాల నిర్మాణం, ఏసి క్యాంపస్, ఏసి బస్సు, రెసిడెన్షియల్, సెమీ రెసిడెన్షియల్ (బ్రేక్ ఫాస్ట్, లంచ్, స్నాక్స్) రాయలసీమ లోనే తొలిసారిగా రోబోటిక్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్, డ్యాన్స్ రూం, మ్యూజిక్ అండ్ క్రాఫ్ట్ రూం, గేమ్స్, స్పోర్ట్స్ వుంటాయని తెలియజేశారు. తెలుగు సబ్జెక్ట్ కు తప్పా మిగిలిన అన్ని సబ్జెక్ట్ లకు బయట ప్రాంతాల నుంచి వచ్చిన నిష్ణాతులైన ఉపాధ్యాయులతో భోదన వుంటుందన్నారు. తాము ఎడిఫై స్కూల్ నుండే ప్రాంచేజీ తీసుకున్నామని ఎడిఫై స్కూల్ అధినేత ఎ.కె.అగర్వాల్ కూడా తమ స్కూల్ ప్రారంభోత్సవానికి విచ్చేస్తారని తెలిపారు. తిరుపతి ఎడిఫై స్కూల్ కూడా ఒక ఫ్రాంచైజి అని వారు చెప్పింది వారికి ఎటువంటి బ్రాంచి లు లేవని మాత్రమే అని స్పష్టం చేశారు. పట్టణ సమీపంలోని కామనూరు వద్ద నిర్మితమైన ఈ స్కూల్ ప్రారంభోత్సవం ఈనెల 31వ తేదీ శనివారం వుంటుందని, మంత్రి మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి తో పాటు స్థానిక ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి, మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, జమ్మలమడుగు టిడిపి ఇంచార్జ్ భూపేష్ రెడ్డి తదితరులు కార్యక్రమంలో భాగస్వాములవుతున్నారని వివరించారు. కావున ప్రొద్దుటూరు పరిసర ప్రాంతాల మరియు కడప జిల్లా ప్రజలు తమ పిల్లలను ఎడిఫై స్కూల్లో చేర్పించి పిల్లల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని ఆయన కోరారు.

## తారక రాముడి జయంతిని జయప్రదం చేద్దాం

పీలేరు మే 25 ప్రభాతవార్త :



పరిశీలిస్తున్న పీలేరు చంద్రగిరి ఎమ్మెల్యేలు

తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న మహాయజ్ఞం లాంటి మహానాడు కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నలుమూలల నుంచి తెలుగు తమ్ముళ్లు, మహిళా లోకం కదం తొక్కి తరలిరావాలని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి టిడిపి కుటుంబ సభ్యులకు పిలుపునిచ్చారు. చింతకొమ్మదిన్నె మండలం, పబ్బాపురం, చర్లో పల్లి పరిధిలో మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించిన మహానాడు ప్రాంగణ ప్రాంతంలో సహచర శాసనసభ్యులు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి, రాజానగరం నియోజకవర్గ ఇన్చార్జ్ పెందుర్తి వెంకటేష్ తదితరులతో కలసి పనులు పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా జరిగే తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రాముడి జయంతి, మహానాడు మహోత్సవం, చారిత్రాత్మకం చేయడానికి సిద్ధం కావాలని, కడప ఇలాఖా లో జరగనున్న పసుపు పండుగను విజయవంతంగా నిర్వహించేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సమిష్టి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కార్యకర్తలు మహానాడు కార్యక్రమంలో పర్యవేక్షిస్తున్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

వీరబల్లి, మే 25, ప్రభాత వార్త:



మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1990, 91 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు, దుగ్గనపల్లి విశ్వనాథరెడ్డి, జయరాం రాజు, మాల్ రెడ్డి రాం రెడ్డి, గంగాదేవి లను ముఖ్య అతిథులుగా ఆహ్వానించి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి 150 మంది వారి కుటుంబంతో సహా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు ప్రస్తుతం చేస్తున్న పనులు, ఒకరినొకరు క్షేమ సమాచారాన్ని తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఇన్ని సంవత్సరాల తర్వాత కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. అందరూ ఒక్కో రంగంలో ఒక్కొక్కరు స్థిరపడి నేడు కార్యక్రమంలో ఇలా ఇదే పాఠశాలలో కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా వారు పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి అవకాశం ఇచ్చిన ప్రస్తుత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 1990,91 విద్యార్థులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పల్లాను కలిసిన టిడిపి నాయకులు

చాపాడు, మే 25, ప్రభాతవార్త:



కడపలో జరగబోయే మహానాడు ఏర్పాట్లలో ఉన్న రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావును పలువురు టీడీపీ నాయకులు కలిశారు. ఆదివారం మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ తో కలిసి టిడిపి నాయకులు వీరనారాయణ యాదవ్ టీడీపీ అధ్యక్షుడితో చర్చించారు. ఈ సందర్భంగా టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ కడపలో ఈ నెల 27,28,29 తేదీల్లో జరిగే మహానాడు ను విజయవంతం చేయాలని సూచించారు. మొట్టమొదటి సారిగా రాయలసీమ నడిబొడ్డున కడప లో ఇంత పెద్ద ఎత్తున మహానాడును జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. అందరూ పది కాలాల పాటు గుర్తుండేలా ఈ కార్యక్రమం జరగబోతోందని అందరూ కలిసి విజయవంతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నారు. వీరనారాయణ యాదవ్ మాట్లాడుతూ మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజల మహానాడు కు తీసుకు రావడానికి ప్రతి ఒక్కరం కృషి చేస్తామని తెలిపారు. ఆయనను కలిసిన వారిలో మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, బీద రవిచంద్ర, టీడీపీ యువనేత గుత్తి వీరనారాయణ యాదవ్ తదితరులు ఉన్నారు.

## జానపద అకాడమీ చైర్మన్‌చే సత్కారం

పీలేరు మే 25 ప్రభాతవార్త :

అన్నమయ్య జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు, భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాలకుంట శ్రీనివాసులును కర్నాటక రాష్ట్ర ప్రభుత్వ జానపద అకాడమీ చైర్మన్ గొల్లహళ్లి శివప్రసాద్ ఘనంగా సన్మానించి సత్కరించారు. ఆదివారం పీలేరులో బాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలకుంట శ్రీనివాసులు మీడియాతో మాట్లాడుతూ భారతీయ అంబేద్కర్ సేన వ్యవస్థాపకులు పిటిఎం శివప్రసాద్ ఉద్యమ పోరాటాలకు ఆకర్షితుడై విద్యార్థి దశ నుంచే ఆయన వెంట నడుస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికై వారిని చైతన్యపరిచి, పోరాటం సాగిస్తూ, అతి చిన్న వయసులోనే అన్నమయ్య జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా ఎన్నికై, అన్నమయ్య జిల్లాలో బహుజన సమస్యలను అధికారుల చేత పరిష్కరించడంలో ముందు వరుసలో ఉన్నందుకు, ఇటీవల భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నిక చేసిన సందర్భంగా మదనపల్లి రాజ్ భవన్ ఫంక్షన్ హాల్లో బాస్ వస్థాపకులు పిటిఎం శివప్రసాద్ సమక్షంలో, బాస్ కుటుంబ సభ్యుల మధ్య కర్నాటక రాష్ట్ర ప్రభుత్వ జానపద అకాడమీ చైర్మన్ గొల్లహళ్లి శివప్రసాద్ ఘనంగా సన్మానించి సత్కరించారన్నారు. ఈ సత్కారం అందుకోవడం తనకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ సన్మానం తన బాధ్యతను మరింత పెంచిందని, బాస్ వ్యవస్థాపకులు పిటిఎం శివప్రసాద్ ఆలోచన విధానాన్ని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ, బహుజన వర్గాల ప్రజలకి బాస్ సంస్థ దగ్గర అయ్యేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు.



## మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

మదనపల్లి మే 25 ప్రభాతవార్త



ఎన్నికైన కమిటీ సభ్యులు

మదనపల్లి మున్సిపల్ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ జనరల్ బాడీ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నట్లు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సురేష్ కుమార్ తెలిపారు. గౌరవాధ్యక్షులు తోపు కృష్ణప్ప గౌరవ సలహాదారులు మురళి, సాంబశివ అధ్యక్షుడు ఎస్.మస్తాన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వాసు, ఉపాధ్యక్షుడు మిఠాయి శ్రీనివాసులు, ఇంద్రాణి, సాంబశివ నాయక్,పి.నరసింహులు, కార్యదర్శి. చలపతి నాయుడు ఆర్గనైజింగ్ కార్యదర్శి దేవా ప్రచార కార్యదర్శి శ్రీనివాసులు రెడ్డి, నర్సింహులు సహయ కార్యదర్శి.జానకీ,రాధా,కె.కృష్ణ ప్రకోశాధికారి.చంద్ర, శంకర్,లను ఎన్నుకున్నారు నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శిలు మస్తాన్, చలపతి నాయుడు మాట్లాడుతూ మా ఎన్నికకు సహకరించిన ఏఐటీయూసీ నాయకులకు, కార్మికులకు అభినందనలు తెలిపారు. కార్మిక సమస్యలపై పోరాటాలు చేపడతామన్నారు.

# మహానాడు విజయవంతానికి కృషి చేయాలి





మైదుకూరు, మే 25, ప్రభాతవార్త:

కడప జిల్లాలో నిర్వహించనున్న మహానాడు కార్యక్రమాన్ని విజయ వంతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెదేపా నేత మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వర రావు, మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పిలుపునిచ్చారు. ఆదివారం సాయంత్రం మైదుకూరు నియోజకవర్గ ముఖ్యనేతలతో ప్రొద్దుటూరు క్యాంపు కార్యాలయంలో వారు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా దేవినేని ఉమా మాట్లాడుతూ, ఈ నెల 27,28,29 తేదీల్లో నిర్వహించనున్న మహానాడు పండగకు మైదుకూరు నియోజకవర్గం నుంచి అత్యధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలి రావాలని కోరారు. మహానాడుకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికపై ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గం నుంచి మహానాడుకు సుమారు ఇరవై ఐదు వేలమంది కార్యకర్తలు తరలి వెళ్లేలా ప్రణాళిక రూపొందించామన్నారు. కడప మహానాడు ఏర్పాట్లను ఇంచార్జ్ మినిస్టర్ సవితమ్మ మరియు సహచర ఎమ్మెల్యే లతో కలిసి పరిశీలించిన మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు మురళీధర్,నియోజకవర్గ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహానాడును విజయవంతం చేయాలి

జమ్మలమడుగు, మే 25, ప్రభాతవార్త:

జమ్మలమడుగు నియోజకవర్గం తెదేపా కార్యాలయంలో ఆదివారం తెదేపా ఇన్ఛార్జి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి, జమ్మలమడుగు నియోజకవర్గం పరిశీలకులు ఎమ్మిగనూరు శాసనసభ్యులు జయ నాగేశ్వర్‌రెడ్డిలు విలేకరుల సమావేశంలో ప్రసంగించారు. ఈ సందర్భంగా జయ నాగేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ఈనెల 29న కడపలో జరిగే మహానాడుకు సుమారు 1000 వాహనాలలో 25వేల మంది జన సమీకరణతో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి, జమ్మలమడుగు నియోజకవర్గం తెదేపా పరిశీలకులు మద్దూరి రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ నాగేశ్వర్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాసులు, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ మల్లికార్జున, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# చిన్నారి మృతికి అశ్రు నివాళి

జమ్మలమడుగు, మే 25, ప్రభాతవార్త:

రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఇటీవల మైలవరం మండలం ఎ.కంబాలదిన్నె గ్రామంలో మూడేళ్ల చిన్నారిని అపహరించి అత్యాచారం చేసి హత్య చేసిన కామాంధుడిని కఠినంగా శిక్షించాలని మాదిగ ఉద్యోగుల సమాఖ్య జిల్లా అధ్యక్షులు పిచ్చికె బాబు మాదిగ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో కొవ్వొత్తులు వెలిగించి చిన్నారి మృతికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దురదృష్టకరమైన ఈ ఘటన అత్యంత బాధాకరమని సభ్య సమాజం తలదించుకునేలా ఉందని భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని పసి పిల్లలు మహిళల పట్ల ఇలాంటి ఘటనలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని ప్రభుత్వం బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి వై.చిన్నయ్య, సుబ్బగాల్ల నరసింహులు, పుట్టా రవి, సీపీఐ ప్రసాద్, నల్లప్ప, మంచాల ఓబులేసు, బొంతల ఓబులేసు, కొండయ్య, ఎం.సి.ఓబులేసు, పి.రాజు, మల్లి, మురళీ, గుర్రప్ప, బాల ఓబులేసు, నాగరాజు, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

సుండుపల్లి, మే 25, ప్రభాతవార్త:



మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాల నందు జరిగిన నెలవారి సమావేశంలో మొదటగా రాబోయే నెలలో చేయవలసిన కార్యక్రమాల గురించి చర్చించడం జరిగింది. తదుపరి ఎస్ఎస్సి మరియు ఇంటర్మీడియట్ లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సుండుపల్లి కెనరా బ్యాంక్ మేనేజర్ మస్తాన్ పాల్గొని విద్యార్థులకు అమూల్యమైన సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మానవతా సుండుపల్లి కన్వీనర్ కృష్ణంరాజు, డైరెక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి, కార్యదర్శి హరికుమార్, ట్రెజరర్ నరసింహ, రామకృష్ణారెడ్డి సురేంద్ర రెడ్డి, నాగరాజు, సుబ్రహ్మణ్యం అమృనాయక్, శంకర్ నాయక్, భీమ్లా నాయక్, నాగరాజు నాయక్, కృష్ణ నాయక్ పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన అమ్మవారికి చల్ల కార్యక్రమం





బద్వేలు, మే 25, ప్రభాతవార్త

బద్వేల్ పట్టణంలోని అబ్బ రాతి వీధిలో ఉన్నటువంటి పోలేరమ్మ తల్లికి గత మూడు రోజులుగా నిర్వహించిన చల్ల పోసే కార్యక్రమం ఆదివారంతో ముగిసింది. శుక్రవారం నుంచి ప్రారంభమైన ఈ కార్యక్రమంలో వీధిలోని మహిళలందరూ భక్తి శ్రద్ధలతో చల్లని సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు. చివరి రోజు అయిన ఆదివారం కూడా తప్పెట వాయిద్యాల నడుమ అమ్మవారికి బోనాలు కాయ, కర్పూరం అందించి తమ భక్తిని చాటుకున్నారు. వార్డు ప్రజలందరూ ఎంత సంతోషంగా ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారు తమనీ చల్లగా చూడాలని, పాడి పంటలు సమృద్ధిగా చేతికందేలా చూడాలని వేడుకోవడం జరిగింది.

## అక్రమ కట్టడాలను కూల్చివేయాల్సిందే

(రెగ్యులరైజేషన్‌కు కూడా అవకాశం ఇవ్వొద్దు)

(దేశ వ్యాప్తంగా న్యాయ స్థానాలకు సూచించిన సుప్రీం కోర్టు)

బద్వేలు లీగల్, మే 25 ప్రభాతవార్త :

పర్మిషన్స్ లేకుండా అక్రమంగా నిర్మించిన కట్టడాలు లేదా భవనాలతో సహా ఇతర కట్టడాలు అనగా ఇల్లీగల్ అండ్ అనాథరైజ్డ్ కన్‌స్ట్రక్షన్స్ పట్ల కఠినంగా వ్యవహరించాలని దేశంలోని అన్ని న్యాయ స్థానాలకు సుప్రీం కోర్టు సూచించింది. వాటికి క్రమబద్ధీకరణ వెసులుబాటు కూడా కల్పించవద్దని ధర్మాసనం సుస్పష్టం చేసింది. చట్టాలను ఉల్లంఘించే అక్రమ భవన నిర్మాణదారులను కాపాడుకుంటూ పోతే ఎలాంటి శిక్షలు ఉండవులే అన్న ధోరణి పెరిగిపోతుందని వ్యాఖ్యానించింది. ఈ నేపథ్యంలో తగిన అధికారి నుండి ఖచ్చితమైన పర్మిషన్లు తీసుకుని నిర్మాణాలు చేపట్టారా? లేదా? అనే అంశాన్ని పరిశీలించాల్సిన బాధ్యత న్యాయ స్థానాలపై ఎంతైనా ఉందని పేర్కొనింది. అధికారిక అనుమతులు లేకుండా నిర్మించిన కట్టడాలకు చట్ట పరమైన క్రమబద్ధీకరణను కూడా ప్రోత్సహించరాదని తేల్చి చెప్పింది. చట్టాలు అంటే గౌరవం లేనివారికి అక్రమ నిర్మాణాలను క్రమబద్ధీకరణ చేయాలని కోరే హక్కు కూడా లేదని పేర్కొనింది. అలాంటి వారి పట్ల ఉదాసీనత చూపరాదని చెబుతూ అక్రమంగా నిర్మించిన రెండంతస్తుల భవనాన్ని కూల్చివేయాలని కలకత్తా మున్సిపాలిటీ పంపించిన నోటీసులను అప్పీలు చేస్తూ ఆ భవన యజమానులు మొదట హైకోర్టును ఆశ్రయించగా స్టేను విధించేందుకు నిరాకరించడంతో సుప్రీం కోర్టులో సవాల్ చేయగా విచారణ చేపట్టిన ధర్మాసనం అక్రమ కట్టడాల కూల్చివేతకు చర్యలు తీసుకోవాలని కోల్‌కతా మున్సిపాలిటీకి ఆ రాష్ట్ర హైకోర్టు జారీ చేసిన ఆదేశాలను సుప్రీం కోర్టు ధర్మాసనం సమర్థించింది. క్రమబద్ధీకరణ చేయలన్న భవన యజమానుల అభ్యర్థనను ధర్మాసనం తిరస్కరిస్తూ న్యాయ స్థానాలు కూడా చట్ట ప్రకారమే వ్యవహరించాల్సి వుంటుందని, అక్రమ నిర్మాణాల వ్యాజ్యముల విచారణ వ్యవహారాదులలో న్యాయ స్థానాలు కూడా కఠినమైన విధానాలను అవలంభించాలని, చట్టాన్ని అతిక్రమించే వారి పట్ల ఏలాంటి సానుభూతి చూపించాల్సిన అవసరం ఎంత మాత్రము లేదని పేర్కొంటూ అక్రమ కట్టడాలను కూల్చివేయాల్సిందేనని తే.30-4-2025 దీన ధర్మాసనం సుస్పష్టం చేసింది. (కనిజ్ అహ్మద్ ఎదిరి సాబుద్దీన్ మరియు ఇతరులు పిటీషన్ ఫర్ స్పెషల్ లీవ్ టు అప్పీల్ (సి) నెం.12199-12200/2025)

## మెగా యోగ కార్యక్రమానికి సమన్వయంతో ఏర్పాట్లు చేయాలి

మదనపల్లె, మే 25: ప్రభాతవార్త

ఈనెల 28న నిర్వహించే మెగా యోగ కార్యక్రమానికి అన్ని శాఖలు సమన్వయంతో పటిష్టంగా ఏర్పాట్లు పూర్తి చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. ఆదివారం మదనపల్లె బెంగళూరు రోడ్లోని బీటీ కళాశాల మైదానాన్ని అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈనెల 28న ఇక్కడ నిర్వహించనున్న మెగా యోగ కార్యక్రమ నిర్వహణ ఏర్పాట్లపై అధికారులతో వివిధ అంశాలలో చర్చించారు. మైదానంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి పరిశుభ్రంగా ఉంచాలని, తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలన్నారు. యోగా చేయడానికి అణువుగా మైదానంలో మ్యాట్ ఏర్పాటు చేయాలని, వచ్చిన వారందరికీ త్రాగునీటి ఏర్పాట్లు తప్పనిసరిగా ఉండాలన్నారు. శిక్షకులు చెప్పే యోగ ఆసనం అందరికీ వినపడేలా మైక్ ఏర్పాటు చేయాలన్నారు. ఇందులో పాల్గొనే అంగన్వాడి టీచర్లు, వర్కర్లు, హెల్పర్లు, ఏఎన్ఎంలు, మెడికల్ అధికారులు, ఆశాలు క్రమశిక్షణతో సంఘటితంగా కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా అధికారులు అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, చేపట్టాల్సిన చర్యలపై పోలీసు అధికారులతో చర్చించారు. అనంతరం వివిధ అంశాలలో చర్చించి తగు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, సబ్ కలెక్టర్ మేఘస్వరూప్, మున్సిపల్ కమిషనర్ ప్రమీల, తాసిల్దార్ ధనుంజయులు, ఐసిడిఎస్, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



అధికారులకు సూచనలు ఇస్తున్న జిల్లా కలెక్టర్

## మృతదేహాలకు నివాళులర్పించిన ఎమ్మెల్సీ



బద్వేలు అర్బన్, మే 25, ప్రభాతవార్త

గువ్వల చెరువు ఘాట్ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో బద్వేలు మండలం చింతపుత్తయపల్లె గ్రామానికి చెందిన బసినేని శ్రీకాంత్‌రెడ్డి, శిరీషరెడ్డి, అలాగే బి. కోడూరు మండలం గంగిరెడ్డి పల్లెకు చెందిన చిన్నారులు రిషికేశవరెడ్డి, సాయి హర్షిత మృతిదేహాలకు ఎమ్మెల్సీ గోవిందరెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈయనతో పాటు రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్య రెడ్డి లు అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని వ్యక్తపరచారు. ఈ ప్రమాదంలో ఇద్దరు చిన్నారులు మృతి చెందడం తీవ్రంగా తలిచి వేసిందన్నారు. వీరి వెంటకా నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి, మాజీ ఆర్టీసీ రీజినల్ చైర్మన్ రెడ్డెం వెంకటసుబ్బారెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి రామసుబ్బారెడ్డి, కోడూరు మండల కన్వీనర్ రామకృష్ణారెడ్డి, మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షులు సుందర రామిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పోలిరెడ్డి, మాజీ ఎంపీపీ వెంకటేశ్వర రెడ్డి, వైస్ ఎంపీపీ శేఖర్ రెడ్డి, జిల్లా అనుబంది భాగాల నాయకులు తోట నాగేశ్వరరావు, లక్ష్మీ నర్సారెడ్డి, బ్రహ్మంగారిమఠం ఎంపీపీ వీరనారాయణరెడ్డి, బి కోడూర్ సింగల్ విండో చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, క్లాస్ 1 కాంట్రాక్టర్ చిలేకాంపల్లె నాగేశ్వర్ రెడ్డి, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం విద్యాభివృద్ధికి విశేష కృషి



చిన్నమండెం, మే 25 ప్రబాత వార్త :

రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి విశేష కృషి చేయడం జరుగుతుందని టిడిపి యువ నాయకులు నిశ్చల్ నాగిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం చిన్నమండెం మండలం, దేవగుడిపల్లె నందు కస్తూరిబా బాలికల గురుకుల జూనియర్ కళాశాల భవన నిర్మాణాలకు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తనయుడు నిచ్చల్ నాగిరెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా నిశ్చల్ నాగిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం విద్యాభివృద్ధికి అధిక నిధులు ఖర్చు చేయడం జరుగుతుందని పేద విద్యార్థుల మెరుగైన విద్యను అందించేందుకు అవసరమైన భవన నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా మండలంలో 1.60 కోట్లతో కస్తూర్బా బాలికల గురుకుల జూనియర్ కళాశాల భవన నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందన్నారు. విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరి మంచి విద్యను అభ్యసించాలన్నారు. ఈ సందర్భంగా చిన్నమండెం మండల ప్రజలు నిచ్చల్ నాగిరెడ్డికి పూల బొకేలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి విద్యార్థుల ప్రతిభకు పట్టాభిషేకం

ప్రొద్దుటూరు మే 25 ప్రభాతవార్త



విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని రాయలసీమ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఉడత వెంకట బసవరావు పద్మశాలి పేర్కొన్నారు. స్థానిక పద్మశాలీయ కళ్యాణ మండపంలో ఆదివారం పద్మశాలీయ అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో పద్మశాలీయ విద్యార్థులకు 27వ ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడి చదివి దానిని సాధించాలన్నారు. పేదరికంలో ఉన్న తన తల్లిదండ్రులు మగ్గం చేస్తూ చదివించారని చదువు. ప్రాముఖ్యతను వివరించారు. ప్రతిభగల విద్యార్థులకు ప్రోత్సహించేందుకు అభ్యుదయ సంఘం పురస్కారాలను అందించడం అభినందనీయమన్నారు. ప్రతిభ గల విద్యార్థుల విద్యాభివృద్ధికి తన వంతుసహకారం అందిస్తానన్నారు. దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ గంజి మల్లికార్జున ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థానాల్లో నిలిచి తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలని ఆకాంక్షించారు. మొబైల్ వాడకాన్ని వీలైనంత తగ్గించాలని, విలువైన సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ బంగారు భవిష్యత్ కు బాటలు వేసుకోవాలన్నారు. సంఘం అధ్యక్షుడు వద్ది నరసింహులు, కార్యనిర్వాహక అధ్యక్షుడు చెన్నా వెంకట చంద్రబాబు మాట్లాడుతూ ప్రతిభ గల విద్యార్థులకు ప్రోత్సహించాలనే ఉద్దేశంతో దాతల సహకారంతో విద్యార్థులకు నగదు ప్రతిభా పురస్కారాలను అందిస్తున్నామన్నారు. అలాగే సంఘం అధ్వర్యంలో చలివేంద్రాల ఏర్పాటు. వనభోజనాలు, నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల అన్ని కులస్థులు 10 తరగతి విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ, ఉచిత వైద్యశిభిరాలను నిర్వహిస్తున్నామన్నారు. పద్మశాలీయ అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలకు సహకరిస్తున్న దాతలకు ధన్యవాదాలు తెలిపారు. 10వ తరగతిలో. ఇంటర్లో అన్ని గ్రూపుల్లో అత్యధిక మార్కులు, ఎంసెట్, జెఈఈ, నీట్, ఇంజనీరింగ్, మెడిసిన్, ఐఐటి, జెఈఈ మెయిన్స్ ర్యాంకులు సాధించిన పద్మశాలీయ విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులు అందించారు. అలాగే పదవ తరగతిలో అత్యున్నత మార్కులు సాధించిన ఇద్దరు విద్యార్థినీ, విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతి పంపిణీ. చేశారు. మొత్తం 80 మంది విద్యార్థులకు రూ.2.80 లక్షలను పంపిణీ చేశారు. అలాగే ఐదు మంది 60 ఏళ్ల దాటిన చేనేత కళాకారులను రూ.2వేలు అందించి సత్కరించారు. కార్యక్రమంలో ఏపీ పద్మశాలీయ సంఘం కో కన్వీనర్ భీమునిపల్లి వెంకట సుబ్బయ్య, జిల్లా అధ్యక్షుడు చెన్నా వెంకట కృష్ణయ్య, జిల్లా మహిళా అధ్యక్షురాలు గుణిశెట్టి సునందన రాజశేఖర్, అభ్యుదయ సంఘం. కార్యనిర్వాహక అధ్యక్షుడు సాధు అశోక్. ప్రధాన కార్యదర్శి వద్ద నాగరాజు, కోశాధికారి. అవ్వారు శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు నందం కుమార్, జలదుర్గం మునిస్వామి, కాల్వ ఆంజనేయులు, ఉమా నరసింహులు, జింకా రమేష్, రవి, బోగా ఆనంద్, కోటా సంజీవ, డాక్టర్ రాంప్రసాద్, సాధు గోపాలకృష్ణ, రమణయ్య, వీర, సింగారయ్య పాల్గొన్నారు.

## శ్రీ సత్యమ్మ తల్లి జాతర మహోత్సవం

ధర్మకర్త పులి సత్యనారాయణ రెడ్డి

పీలేరు మే 25 ప్రభాతవార్త :





మండలంలోని గండబోయనపల్లె కోటలో వెలసిన శ్రీ సత్యమ్మ తల్లి జాతర మహోత్సవాలు అంగరంగ వైభంగా జరిగాయి ఇందులో భాగంగా ఆదివారం ఉదయం అమ్మవారికి జలాభిషేకం, పంచామృతాభిషేకం, కుంకుమార్చన తదితర కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం విశేషాపుష్పాలంకరణలో అమ్మవారు దర్శనభాగ్యం కల్పించారు అనవాయితీగా కుమ్మర్లఇంటి నుంచి తయారు చేసిన గంగమ్మ మట్టి ప్రతిమను పుష్పపల్లకిలో అధిరోహించి గ్రామోత్సవం నిర్వహించారు అనంతరం నడివీధి గంగమ్మ దగ్గర అధిరోహింప జేసి విశేష పూజలు నిర్వహించారు తదుపరి గ్రామమహిళలు దీలుబోణాలను మంగళవాయిద్యాల నడుమ తీసుకుని గ్రామంలోని పుర వీధుల గుండా సత్యమ్మతల్లి వద్దకు చేరుకుని దీలుబోణాలు అమ్మవారికి సమర్పించుకుని మొక్కులు తీర్చుకున్నారు. పెద్దఎత్తున పరిసర గ్రామాల నుంచి ప్రజలు తరలివచ్చి అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. నేడు సోమవారం మట్టితో తయారు చేసిన అమ్మవారిని నీటిలో నిమజ్జనం చేయనున్నారు. అలాగే నేడు సాయంత్రం 6గంటలకు గాటుకూడు ఉత్సవాన్ని అంగరంగ వైభంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయప్రధాన అర్చకులు ఉత్తేజ్స్వామి, ఆలయ ధర్మకర్త పులి సత్యారెడ్డి, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## పదోన్నతుల్లో పారదర్శకతను పాటించాలి

జమ్మలమడుగు, మే 25, ప్రభాతవార్త:



ప్రస్తుతం ఉమ్మడి కడప జిల్లాలో జరుగుతున్న ప్రధానోపాధ్యాయ పదోన్నతులను పారదర్శకంగా నిర్వహించాలని కడప జిల్లా మాదిగ ఉద్యోగుల సమాఖ్య జిల్లా అధ్యక్షులు పిచ్చికె బాబు మాదిగ డిమాండ్ చేశారు. అదికారులు పదోన్నతుల్లో ప్రతి సారి అడక్వెన్సీ పేరుతో ఎస్సీల 15% కోటాను తగ్గించే ప్రయత్నం చేయడం దారుణమని ఎస్సీల కోటా ఏరకంగా అడిక్వెన్సీకి చేరిందో పూర్తి వివరాలతో రిజర్వేషన్ల వారీగా వెల్లడించాలని ప్రధానోపాధ్యాయుల హోదాతో సమానమైన ఎంఈవో-2 పోస్టులను సైతం టోటల్ క్యాడర్ స్ట్రెంత్‌గా లెక్కించాలని అలాగే ప్రస్తుతం జరుగుతున్న ప్రధానోపాధ్యాయ పదోన్నతుల్లో ఎస్సీల ఉప వర్గీకరణ కోటాను ఏ విధంగా భర్తీ చేస్తారో బహిర్గత పరచాలని వారు కోరారు. పదోన్నతుల్లో ఎస్సీలకు అన్యాయం జరిగితే సహించేది లేదని అలాగే పదోన్నతుల్లో సమానత్వం కొరకు ఎస్సీ వర్గీకరణను స్పష్టంగా అమలు పరచాలని వారు డిమాండ్ చేశారు. సోమవారం డీఈవో, ఆర్‌జేడీ, కలెక్టర్‌ను కలిసి పదోన్నతులను నిష్పక్షపాతంగా నిర్వహించాలని కోరుతామన్నారు.

## జనసంద్రంగా మారిన గంగమ్మ ఆలయం

లక్కిరెడ్డిపల్లి : మే 26 ప్రభాత వార్త



మండల పరిధిలోని అనంతపురం గ్రామంలో వెలసిన గంగమ్మ ఆలయం ఆదివారం భక్తులతో జనసంద్రంగా మారింది. ఆదివారం చుట్టుపక్కల నుంచే కాకుండా ఇతర జిల్లాల నుంచి వేల సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఆలయ సిబ్బంది భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఉదయం తెల్లవారుజాము నుంచే భక్తులు క్యూ లైన్ లో వేచి ఉండి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆరె శివయ్య అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేయించారు. ఆలయ ప్రధాన అర్చకులు చెల్లు గంగన్న వంశీయులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు చెల్లు సురేంద్ర, గంగాంజనేయులు, అలాయ సిబ్బంది మధుసుధన్ రెడ్డి, మార్కండేయ, తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీని మర్యాదపూర్వకంగా కలిసిన హరీష్ రెడ్డి

పీలేరు మే 25 ప్రభాతవార్త :

రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డిని వైకాపా యువ నాయకులు హరీష్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆదివారం ఆయన ఎంపీని తిరుపతిలోని వారి స్వగృహంలో కలసి నియోజకవర్గ సమస్యలను వివరించినట్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు హరీష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజంపేట పార్లమెంటు పరిధిలోని నియోజకవర్గాల పరిధిలోనే కాకుండా ముఖ్యంగా పీలేరు నియోజకవర్గంలో మంచినీటి కొరత ఎక్కువగా ఉన్నందున వాటికి ఎంపీ నిధులు కేటాయించాలని కోరినట్లు ఆయన అన్నారు. అందుకు స్పందించిన ఎంపీ పీలేరు నియోజకవర్గంలో ప్రత్యేకంగా పార్లమెంటు సభ్యుల నిధులు ఇప్పటికే మంజూరు చేశామని, మంచినీరు, మురుగునీటి కాలవల సమస్య ఉన్నచోట మరింత నిధులు మంజూరు చేసేందుకు కృషి చేస్తానని ఎంపీ తెలిపినట్లు హరీష్ రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో హరీష్, శ్రీనివాసులు, వైసిపి యువ నాయకులు సుంకర చక్రధర్, పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పోరుమామిళ్లలో జిల్లాస్థాయి టైక్వాండో పోటీలు

పోరుమామిళ్ల రూరల్, మే 25ప్రభాతవార్త:



మాట్లాడుతున్న జిల్లా తైక్వాండో సెక్రెటరీ నాయబ్ రసూల్

పోరుమామిళ్ల వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో (మలకత్వ) జిల్లాస్థాయి టైక్వాండో పోటీలు, రాష్ట్రస్థాయికి సెలక్షన్స్ జరుగునని జిల్లా తైక్వాండో సెక్రెటరీ నాయబ్ రసూల్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ ఇందులో బంగారు పతకం సాధించిన వారు అనంతపురం జిల్లాలో జరుగురాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనుటకు అర్హత సాధిస్తారన్నారు. ఇందులో పాల్గొనుటకు ఆధార్ కార్డ్ రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు జనన ధ్రువీకరణ పత్రంతో హాజరు కావలెనని తెలిపారు. ఈ పోటీలు న్యూ ఆంధ్ర ప్రదేశ్ టైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగునన్నారు.

## పోర్టబుల్ ఏ.ఐ పవర్డ్ స్కిన్ డిసీజ్ డిటెక్షన్ సిస్టమ్‌ను అభివృద్ధి చేసిన మిట్స్ విద్యార్థులు

కురబలకోట, మే 25 ప్రభాతవార్త

మదనపల్లె సమీపం లోని మదనపల్లె ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కలశాల నందు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం (ECE) లో చివరి సంవత్సరం విద్యార్థులు ఎం. సాయి కృష్ణ, జి.సుధీర్ మరియు పి. తన్వీరుద్దీన్ లు అసిస్టెంట్ ప్రొఫెసర్ టి.మణివన్నన్ ఆధ్వర్యంలో చర్మ వ్యాధులను ముందస్తుగా గుర్తించడం మరియు వర్గీకరించడం లక్ష్యంగా డీప్ లెర్నింగ్‌బేస్డ్ టెలిడెర్మటాలజీ వ్యవస్థను విజయవంతంగా అభివృద్ధి చేశారని కలశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. చర్మ క్యాన్సర్ మరియు ఇతర చర్మసంబంధ రుగ్మతల కేసులలో ముఖ్యంగా నిపుణుల సంరక్షణకు ప్రాప్యత పరిమితంగా ఉన్న పేద మరియు గ్రామీణ ప్రాంతాలలో ఆందోళనకరమైన పెరుగుదలను గుర్తించి, విద్యార్థి బృందం ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ ఆధారిత, మల్టీ క్లాస్ చర్మ గాయాల వర్గీకరణ వ్యవస్థను ప్రతిపాదించి తయారుచేశారని ఆయన అన్నారు. ఈ ప్రాజెక్ట్ కన్వల్యూషనల్ న్యూరల్ నెట్‌వర్క్‌లను (CNN©Õ) ప్రభావితం చేస్తుంది అని అన్నారు. కన్వల్యూషనల్ న్యూరల్ నెట్‌వర్క్‌లు (CNN©Õ) అనేది చిత్రాలు మరియు వీడియోలు వంటి దృశ్య డేటాను విశ్లేషించడానికి మరియు ప్రాసెస్ చేయడానికి ప్రధానంగా రూపొందించబడిన ఒక ప్రత్యేక రకమైన లోతైన అభ్యాస నమూనా అని, ఇమేజ్ వర్గీకరణ, వస్తువు గుర్తింపు, ముఖ గుర్తింపు మరియు వైద్య చిత్ర విశ్లేషణ వంటి పనులలో సి.ఎన్.ఎన్ లు విస్తృతంగా ఉపయోగించబడుతాయని ఆయన అన్నారు. వెబ్ లేదా మొబైల్ ఆధారిత టెలిమెడిసిన్ ఇంటర్‌ఫేస్ ద్వారా సమర్పించబడిన చిత్రాల నుండి చర్మ గాయాలను వర్గీకరించడానికి అభ్యాస పద్ధతులను ఇందులో పొందుపరిచారని ఆయన అన్నారు. తద్వారా అనేక రకాల చర్మ పరిస్థితులను ఖచ్చితంగా గుర్తించగలదు అని, వాటిలో నిరపాయకరమైన నెవి, మెలనోమా, బేసల్ సెల్ కార్సినోమా, స్క్వామస్ సెల్ కార్సినోమా, సెబోర్‌హెయిక్ కెరాటోసిస్ లు ఉన్నాయిని, ఫ్రేమ్‌వర్క్ ఇమేజ్ ప్రీప్రాసెసింగ్, ఫీచర్ ఎక్స్‌ట్రాక్షన్, వర్గీకరణ, ఫలితాల విజువలైజేషన్ మరియు టెలిమెడిసిన్ కనెక్టివిటీ వంటి కీలక భాగాలను ఏకీకృతం చేస్తుంది అని అన్నారు. ఇది రిమోట్ డెర్మటోలాజికల్ దయాగ్నస్టిక్స్ కోసం బలమైన మరియు స్కేలబుల్ పరిష్కారంగా మారుతుంది అన్నారు. ఈ కాంపాక్ట్, పోర్టబుల్ సిస్టమ్ చర్మవ్యాధి నిపుణులకు ప్రాప్యత పరిమితంగా ఉన్న గ్రామీణ మరియు తక్కువ సేవలందించే ప్రాంతాలలో ఆరోగ్య సంరక్షణ అంతరాన్ని తగ్గించడం లక్ష్యంగా డెవలప్ చేసారమని విద్యార్థులు తెలిపారు. ఉపయోగించడానికి సులభమైన, ఖర్చుసమర్థవంతమైన మరియు నిజసమయ పరిష్కారాన్ని అందించడం ద్వారా, పరికరం ప్రారంభ రోగ నిర్ధారణను మెరుగుపరుస్తుంది అని, రోగులు మరియు ఆరోగ్య సంరక్షణ కార్మికులు సకాలంలో చర్య తీసుకోవడానికి ఇది ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. ఈ ప్రాజెక్ట్ వైద్య నిర్ధారణలో పొందుపరిచిన ఏ.ఐ యొక్క పెరుగుతున్న సామర్థ్యాన్ని హైలైట్ చేయడమే కాకుండా, మిట్స్ విద్యార్థుల సాంకేతిక నైపుణ్యం మరియు సామాజిక నిబద్ధతను కూడా ప్రదర్శిస్తుంది ఆయన అన్నారు. విద్యార్థులను మరియు గైడ్ ను కరెస్పాండంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, విభాగాధిపతి డాక్టర్ రాజశేఖరన్, ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ డాక్టర్ నాగ శ్వేతా తదితరులు అభినందనలు తెలియజేసారు.



## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

బ్రహ్మంగారిమఠం మే 25 ప్రభాతవార్త

బ్రహ్మంగారిమఠం మండలంలో మల్లేపల్లి సచివాలయంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చినట్లు వైద్యులు తెలిపారు. మండల తెదేపా అధ్యక్షుడు చెన్నుపల్లె సుబ్బారెడ్డి సూచనలతో మల్లెపల్లె సర్పంచ్ భర్త చిలమల నారాయణ ఆధ్వర్యంలో ఆదివారం మల్లెపల్లె సచివాలయంలో మైదుకూరుకు చెందిన ఎస్ ఎల్ ఆర్ హాస్పిటల్ డాక్టర్ మూలె రామ అనిల్ కుమార్ రెడ్డి ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈఉచిత వైద్య శిబిరానికి మండలంలోని చుట్టుపక్కల ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. వచ్చిన రోగులకు పరీక్షలు నిర్వహించి వారికి అన్ని రకాల చికిత్సలు మందులు పంపిణీ చేశారు.






వార్త

రిపోర్టర్స్ కావలెను

తెలుగు దిన పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న వార్త దిన పత్రిక నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

అన్నమయ్య జిల్లా

నందలూరు, ఓబులవారిపల్లె, రైల్వేకోడూరు రాయచోటి అర్బన్

కడప జిల్లా

కడప క్రైం, సికెదిన్నె, మైదుకూరు రూరల్ మైలవరం, పులివెందుల అర్బన్, బద్వేలు రూరల్. గోపవరం, పులివెందుల రూరల్

ఇంటర్వ్యూ తేదిలు : 26.05.2025 నుండి 31.05.2025 వరకు మీ పూర్తి బయోడేటాతో ఈ క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

వార్త కార్యాలయం, డోర్ నెం. 1-2237, హౌసింగ్ బోర్డు కాలని, విశ్వేశ్వరయ్య సర్కిల్ దగ్గర, రైల్వేస్టేషన్ రోడ్డు, కడప. సెల్ నెం. 9848787289, 8919566086